

ఇతరుల మెదళ్లను

పనిచేయించగలివాడే మేధావి

- సుభాష్ చంద్రబోస్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 100 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (26-06-2022) | పేజీలు : 13





## ప్రకాశంలో 4వ విడత కౌలు రైతు భరోసా యాత్ర

- రాష్ట్ర దశ, దిశ మారుస్తాం
- అవినీతి, లంచగొండితనం లేని పాలన తీసుకొస్తాం
- బాధ్యత గల వ్యక్తులనే చట్టసభలకు పంపిస్తే రాష్ట్రం బాగుపడుతుంది
- వైసీపీకి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం సర్వనాశనమే
- లక్షల కోట్లు అప్పులు తెచ్చి జేబులు నింపుకున్నారు
- కాగ్ ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు
- తప్పు చేస్తే సీఎంనైనా నిలదీసే యువత ఉండాలనే పార్టీ పెట్టాను
- యువతకు ఉపాధి, కన్నీరు పెట్టని రైతాంగం ఉండాలన్నదే జనసేన ఆశ
- షణ్ముఖ వ్యూహంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తాం
- పర్చూరు రైతు భరోసా సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కౌలు రైతుల ఆత్మహత్యలు అధికమైయ్యాయి. అందులోనూ వారికి అందాల్సిన నష్ట పరిహారం అందజేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపధ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా జూన్ 19న గుంటూరు జిల్లా మీదుగా ప్రకాశం జిల్లాలో ఈ కౌలు రైతు భరోసా యాత్రను నిర్వహించారు. జిల్లాలో 73 మంది మృతి చెందిన కౌలు రైతు కుటుంబాలకు రూ. లక్ష చొప్పున జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కథనాన్ని వివరంగా “ఒకసారి... జనసేనకు అవకాశమివ్వండి” అనే శీర్షికతో అందుబాటులో ఉంచాం..

వివరాలు లోపలిపేజీలో...

## ఆడబిడ్డలను కించపరిస్తే బలంగా సమాధానమిస్తాం

- మీడియాపై కేసులు నమోదు అప్రజాస్వామికమన్న పవన్ కళ్యాణ్



వివరాలు లోపలిపేజీలో...

## భవిష్యత్తు తరాలను కాపాడుకోవటానికి జనసేనను గెలిపించుకోవాలి



- రాష్ట్రాన్ని అవినీతిపరులు, దోపిడీదారుల నుంచి విముక్తి చేయాలి
- పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యే వరకు ఒక కార్యకర్తనై పనిచేస్తా
- జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు



ఇతరుల మెదళ్లను

పనిచేయించగలివాడే మేధావి

- సుభాష్ చంద్రబోస్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 100 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (26-06-2022) | పేజీలు : 13


# ఒకసారి.. జనసేనకు అవకాశమివ్వండి

- రాష్ట్ర దశ, దిశ మారుస్తాం
- అవినీతి, లంచగొండితనం లేని పాలన తీసుకొస్తాం
- బాధ్యత గల వ్యక్తులనే చట్టసభలకు పంపిస్తే రాష్ట్రం బాగుపడుతుంది
- వైసీపీకి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం సర్వనాశనమే
- లక్షల కోట్లు అప్పులు తెచ్చి జేబులు నింపుకున్నారు
- కాగ్ ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు
- తప్పు చేస్తే సీఎంనైనా నిలదీసే యువత ఉండాలనే పార్టీ పెట్టాను
- యువతకు ఉపాధి, కన్నీరు పెట్టని రైతాంగం ఉండాలన్నదే జనసేన ఆశ
- షణ్ముఖ వ్యూహంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తాం
- పర్చూరు రైతు భరోసా సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్



**ప్రకాశం, (జనస్వరం) :** అడిగిన వారు ఎవరెవరికో అవకాశం ఇచ్చారు... ఈసారి జనసేన పార్టీకి సంపూర్ణ అండదండలు అందించి ఆశీర్వదించండి... రాష్ట్ర దశ దిశను మార్చే బాధ్యత తీసుకుంటామని జనసేన పార్టీ అధ్యకులు పవన్ కళ్యాణ్ ప్రజలకు హామీ ఇచ్చారు. అవినీతి, లంచగొండితనం లేని పాలన అందిస్తామని, తప్పు చేసిన నాయకుడిని ప్రజా కోర్టులో నిలబెట్టి శిక్షపడీలా చేస్తామని జనసేన వైపు చూడాలని కోరారు. బాధ్యత గల వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా పంపించకపోతి రాష్ట్రం బాగుపడదని, వైసీపీకి మరోసారి. అవకాశం ఇస్తే రాష్ట్రం సర్వ నాశనమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు సుభిక్షంగా ఉండాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలన్నా, కన్నీరు పెట్టని రైతాంగం ఉండాలన్నా ఒక్కసారి జనసేనకు అండగా నిలబడాలని కోరారు. ఆదివారం సాయంత్రం పర్చూరులోని ఎస్కెపిఆర్ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమం జరిగింది. సాగు భారమై బలవన్మరణానికి పాల్పడిన 74 మంది కౌలు రైతు, కుటుంబాలను పవన్ కళ్యాణ్ పరామర్శించి, ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అధికారంలోకి వస్తే అద్భుతాలు చేస్తామని, ప్రజల కన్నీరు తుడుస్తామని, 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు చెప్పారు. వాళ్లు చెప్పిన మాటలు. నమ్మి మీరు కూడా వాళ్లను గెలిపించారు. వాళ్లు అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో 3వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే... ఆత్మహత్యలు చేసుకున్న వారు రైతులే కాదన్నట్లు మాట్లాడుతున్నారు.

**ఒక్క ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే దాదాపు 84 మంది కౌలు రైతులు:**

బలవన్మరణాలకు పాల్పడితే ఇప్పటి వరకు వాళ్లను ప్రభుత్వం గుర్తించలేదు. చనిపోయిన వాళ్లకు గుర్తింపు కార్డులు లేవని అంటోంది. కౌలు రైతులకు పాస్ పుస్తకాలు, గుర్తింపు పత్రాలు ఉండవని వ్యవసాయం తెలిసిన అందరికీ తెలుసు ఒక్క ముఖ్యమంత్రికి తప్ప.

**ప్రామిస్ చేయడం...మోసం చేయడమే వైసీపీ నైజం.**

వైసీపీ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తే ఆనందపడేవాడిని. కానీ వాళ్లు చెప్పేది ఒకటి... చేస్తోంది మరొకటి. పరిశ్రమలు వస్తాయి. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. మద్యపాన నిషేదం అన్నారు. పోలవరం పూర్తి చేస్తామన్నారు. బీజేపీ మెడలు వంచైనా ప్రత్యేక హోదా తీసుకొస్తామని, ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని చెప్పారు. ఇలా ఇచ్చిన ఏ హామీని వాళ్లు నిలబెట్టుకోలేదు. ప్రామిస్ చేయడం ప్రజలను మోసం చేయడం వైసీపీ నైజంగా మారింది. వైసీపీ నాయకులు సంస్కారం, ఇంగిత జ్ఞానం లేకుండా ఏది పడితే అది మాట్లాడొచ్చు. మనం మాత్రం వాళ్లను ఒక్క మాట కూడా అనకూడదు. రోడ్ల దుస్థితి గురించి ప్రశ్నించినందుకు ఈ జిల్లాకు చెందిన వెంగయ్య నాయుడు అనే జనసైనికుడిని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. వాళ్ల పాలసీలను ప్రశ్నించినందుకు నన్ను వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. వాళ్లకు తెలియని విషయం ఏంటంటే నేను వాళ్లకంటే గట్టి మనిషిని. పాలసీపరంగా మాట్లాడుకుందాం అంటే మేము ముందు దానికీ ప్రాధాన్యత ఇస్తాం కాదు. గొడవే పడతాం అనుకుంటే ఏ స్థాయి గొడవకైనా సిద్ధం. మీ దగ్గర అధికారం, గూండా డబ్బు బలం ఉంటే మా దగ్గర టంగుటూరి ప్రకాశం పంతులు గారిని స్ఫూర్తిగా తీసుకున్న గుండె ధైర్యం ఉంది.

**వాళ్లకో న్యాయం మనకో న్యాయమా?**

ఎవరు మీదయినా చిన్న క్రిమినల్ కేసు ఉంటే ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హుడు అని ముద్ర వేసి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. అలాంటిది ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేల మీద అన్ని కేసులు ఉన్నా ఎలా వస్తున్నాయి ప్రజా ప్రతినిధులుగా కొలువులు? మనకనా. యూల్స్... వాళ్లకి వర్తించవా? మనకో న్యాయం వాళ్లకో న్యాయమా? ముఖ్యమంత్రి పొంత చిన్నాన్న వివకానందరెడ్డని హత్య చేశారు. మొదట గుండెపోటు అన్నారు. తరువాత ఎవరో హత్య చేశారన్నారు. ఇప్పుడు విచారణకు వచ్చిన సీబీఐ అధికారులను బెదిరిస్తున్నారు. ఈ పరిస్థితి మార్చాలనే జనసేన పార్టీ పెట్టాను. పార్టీ స్థాపించింది ముఖ్యమంత్రి అయిపోవాలనే, సీఎం కాకపోతే వెనక్కి వెళ్లిపోవాలనే కాదు. ముఖ్యమంత్రి తప్పు చేసినా చొక్కపట్టుకొని నిలదీసే యువతను తయారు చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను. జనసేన పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించినా ప్రశ్నించే హక్కు ప్రజలు కోల్పోకూడదు. మా వాళ్లు తప్పు చేసినా, నేను తప్పు, చేసినా మమ్మల్ని నిలదీసే ప్రజాస్వామ్యాన్నీ కోరుకుంటాను.

**మీరు సీబీవి దత్తపుత్రుడు ఇది వాస్తవం**

పాదయాత్రలు, ఓదార్పు యాత్రలు చేసి ముద్దులు పెట్టి

4



## ఎడిటోరియల్

# వార్తలు – విలువలు

'జనం కోసం నిజం చెప్పడమే జర్నలిజం' ప్రపంచమంతా వార్తా రూపంలో కళ్లకు కట్టినట్టు కనబరిచే అత్యంత బలమైన మాధ్యమం. మనిషిని సంఘంతో ముడిపెట్టి ఒక బలమైన సామాజిక అంశానికి పూనుకున్న ఉద్యమం జర్నలిజం. మన దేశం యొక్క ధర్మసూత్రం "సత్యమేవ జయతే". అంతటి మహోన్నత ధర్మసూత్రాన్ని భుజస్కంధాలపై మోస్తున్న ప్రథమవర్గం జర్నలిజం. జనం బాగు కోసం వారిని చైతన్యపరచి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందుకునేందుకు, కష్టనష్టాలను విశదపరచి ముందస్తు హెచ్చరికలు చేసేందుకు, మనిషికి మూడవ నేత్రంగా ప్రపంచాన్ని చూపించేందుకు, తప్పుదోవ పడుతున్న వ్యవస్థల అసలురంగును బయటపెట్టేందుకు సిద్ధమయ్యిందే జర్నలిజం.




ఇంతటి ఉన్నతమైన స్థానం కలిగిన ఈ వ్యవస్థలు ప్రజలకిగాని, దేశానికిగాని ఏ రకంగా ఉపయోగ పడుతున్నాయనేది పరికించి చూస్తే కనబడేవి గతం చేసిన త్యాగాలు, అమ్ముడుపోతున్న వర్తమానాలు, భవిష్యత్తును బలిపెడుతున్న రాజకీయ చదరంగాలు. ఆ చదరంగాన్ని దగ్గరుండి మరీ నడిపిస్తున్న వింతలు, విలువలకు పాతరేసిన విపరీతాలు. సామాజికకోణంలో ఆలోచిస్తే ఒక నిజాన్ని కప్పిపుచ్చి జరుగుతున్న అక్రమాన్ని గ్రహించిన ఒక వ్యక్తి జనబాహుళ్యంలో ఆ అక్రమ సంఘటనపై ప్రతిఘటనకు ప్రేరణయ్యేందుకో లేక మరోసారి అటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్త పడేందుకో బాధ్యత తీసుకుని ముందస్తు హెచ్చరికని జారీ చేస్తున్న భాగమే జర్నలిజం, అదే వారి మొదటి సిద్ధాంతం. కేవలం జరిగిన అంశాలను ప్రచురించడానికో, లోకం తీరును చూపించడానికై ఉపయోగించే అతి స్వల్ప మాధ్యమంగా దీనిని భావిస్తే విలువలకు తిలోదకాలివ్వడమే కాకుండా అసలు ఉద్దేశ్యానికే సరితూగని విషయంగా పరిగణించాల్సి వస్తుంది.

శతాబ్దాల కాలంగా సాగుతున్న ఈ వార్తావిశేషాల సేకరణ, వాటిని ఒకచోట నుండి మరొక చోటుకు చేరవేసే విధానం, అతివేగంగా మారుతున్న కాలమాన పరిస్థితులు, సామాజిక, రాజకీయ, సాంప్రదాయ అంశాలు వాటి ఉనికిపై జరుగుతున్న వింతలు, ఆయా దేశ వ్యవస్థల పనితీరు, ప్రపంచ, దేశ ఆర్థిక విధానాల వల్ల మనిషి మనుగడకు ఎదురయ్యే అంశాలు. అన్నీ తన వ్రాతలతో, మాటలతో తెలియపరిచే ఉన్నత సాధనం నేడు ఏమి చేస్తుందో చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. ఏ వ్యవస్థైనా మనుగడ సాగించాలంటే నమ్మకాన్ని కోల్పోకూడదు, అయితే ఇప్పటి పాత్రికేయత సత్యాన్ని అందించే విధంగా అడుగులు వేస్తోందా.. లేక సత్యాన్ని విస్మరించి మనుగడకు కొత్త దారులు వెతుకుతుందా..! ? ఈ పాత్రికేయత, వార్తామాధ్యమాల నిజాన్ని ఎలా సమాజానికి వడ్డిస్తుంది..!? లోతుగా చూస్తే వారు చేసే సామాజిక విధ్వంసం ఏమిటి..!? ప్రజలు ఏమి ఆశిస్తున్నారు..!? ప్రజాచైతన్యం విస్మరించి నేటి జర్నలిజం ప్రభుత్వాల, రాజకీయ పక్షాల ఉనికి పోరును తనపైన వేసుకుని వాటికి రంగులద్దుతూ సామాజిక సంక్షేమాన్ని విస్మరించి నడిపిస్తున్నాయనడంలో సందేహం లేదు. కొన్ని మాధ్యమాలు నిజాయితీగా వ్యవహరిస్తున్నా ఆ శాతం చాలా తక్కువని చెప్పవచ్చు. ఊహలను నిజాలుగా, జరుగుతున్న విషయాలు వారికి లాభదాయక మైతే.. పక్షపాత ధోరణితో మంచి పనిగా చిత్రీకరిస్తూ చేసే చర్యలతో నేటి జర్నలిజం అక్రమాలకు, కుట్రదారులకు వెన్నుదన్నుగానూ నిలుస్తూ కొందరి పక్షాన నిలబడి జరుగుతున్న అన్యాయాన్ని కాక ఏ మోసంతో వారు పబ్బం గడుపుకోవాలనుకుంటున్నారో ఆ మోసాన్ని గొప్పగా, మంచికి జరిగే అంశంగా చూపిస్తూ సామాజిక బాధ్యతను పూర్తిగా విస్మరిస్తుంది. ఈ చర్యలే వ్యవస్థలను నడిపించే వారి మీద ఒక అంచనాకు రాలేని పరిస్థితిని తీసుకువస్తున్నాయి. పూర్తిగా ప్రజల ఆలోచనను చంపేస్తూ సందిగ్ధంలోనికి నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితులను మార్చాల్సిన అవసరం ఉన్నా పాలకుల ఉనికి, అవినీతి సామ్రాజ్యాల విషవలయం అందుకు సన్నద్ధంగా లేదు. జవాబుదారీతనంలేని పాలకులను ప్రశ్నించాల్సిన, ఆ జరుగుతున్న అంశంపై లోటుపాట్లు ప్రజలు గమనిస్తున్నారనే ఆలోచన కల్పించాల్సిన వారే స్వార్ధంతో నిజాన్ని కప్పేయడం వెరశి సమాజానికి అన్యాయం చేస్తున్నాయి.

ప్రసారమాధ్యమాలు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నో మార్పులకులోనయ్యాయి. గతంలో ఈ వార్తలన్నీ కాగితాలపై ముద్రణ ద్వారా ప్రచురితమయ్యేవి. ఇప్పుడవి పూర్తిస్థాయి వార్తా మాధ్యమాలుగా దృశ్యాలను కూడా ఎప్పటికప్పుడు చూపించగలిగేవిగా రూపాంతరం చెందాయి. కానీ గతంలో చూపించిన విలువలు మాత్రం చూపించ లేకపోతున్నాయనడంలో సందేహమే లేదు. 24 గంటలూ వార్తావిశేషాలను ప్రచారం చెయ్యడానికి తగినన్ని అంశాలు ఉండాలి కదా..!! ఈ 24 గంటల ప్రసార మాధ్యమాలు మొదలైనప్పటినుండీ జరుగుతున్న వింతలు వ్యక్తపరచడానికి సామాన్యుడి శక్తి సరిపోదనడంలో అతిశయోక్తిలేదు. వ్యక్తులు వారి జీవితాలను కూడా వార్తాంశంగా మారుస్తూ వారి మానసిక స్థితిపై అలజడి రేపుతున్న ఈనాటి పాత్రికేయ విలువలు సామాన్యుడికి ఒక పట్టాన అర్థం కావు.

ఎక్కడ అవినీతి విజృంభిస్తుందో అక్కడ వారి ఎదుగుదలకు బాటలు వేసుకునే చర్యలు ఈ వార్తామాధ్యమాలు చేపడుతున్నాయనే లోగుట్టు కూడా ప్రజలలో బలంగానే నాటుకు పోయింది. వ్యక్తిత్వహననం, అసాంఘిక కార్యక్రమాలపై విస్తృతమైన ప్రచారం, వార్త యొక్క నిడివిపై, ప్రసారంపై ఏ విధమైన నియంత్రణ లేకపోవడం ఇలా ఎన్నో అంశాలు ఆ 24 గంటల యొక్క జరుగుబాటుకి అందిన విశేషాలుగా పరిణమించాయి. జర్నలిజం యొక్క నైతికతపై నీలిమేఘాలు కమ్ముకుంటున్న ఈ క్రమంలో జరిగిన/జరుగుతున్న సంఘటనల పైన వాటి యధార్ధ పరిస్థితులపై కూడా అనుమానాలు వ్యక్తపరిచే రోజులు వచ్చాయి.

ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ప్రభుత్వాలే వారి పరిపాలనను పొగుడుకునేందుకు అంతా బ్రహ్మాండంగా జరుగుతుందని నమ్మబలికేందుకు, వచ్చే రోజులన్నీ అభివృద్ధికి తార్కాణాలుగా అభివర్ణిస్తూ ఎవరి బాకా వారు ఊదుకుంటున్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇరువురు ఈ సొంత బాకాను ఊదుకోవడంలో పోటీపడుతూ అసలు నిజాన్ని పక్కదోవపట్టిస్తూ ప్రజల్ని వెర్రి వారిని చేస్తున్నారు. ఈ ప్రసారమాధ్యమాల తోడులేని వారి సామాజిక సేవ, చైతన్య దృక్పథం పూర్తిస్థాయిలో ప్రజలలోకి వెళ్లడానికి అవకాశాలు ఉండడం లేదు. కొన్ని సాంఘిక ప్రసారమాధ్యమాల వల్ల తెలియపరుచుకునే అవకాశం కలిగినా అది జనంలోకి చేరేందుకు సమయం పడుతుంది. ఫలితాలు ఆశించినంతగా ఉండడం లేదు.

ప్రభుత్వాలు జనానికి కల్పించాల్సిన ఉపాధి అవకాశాల మీద కాక వారు పన్నుల రూపంలో వసూలు చేసి తిరిగి వాటితోనే జనాకర్షక పథకాలతో విస్తృత ప్రచారం కల్పించుకుని నెట్టుకొస్తున్నారు. పూర్తిగా వ్యాపార ధోరణిలో మారిపోయిన ఈ వార్తా ప్రసారమాధ్యమాల నుండి జనం కోసం, వారి చైతన్యం కోసం ఏదో చేస్తారనుకునే రోజులు అడుగంటిపోతున్నాయి. నియంత్రణ లేకపోవడం, వారిని ఎదురుతిరిగే పరిస్థితులు లేకపోవడం వల్ల నేటి జర్నలిజం వారి ఆర్థికస్థితిని మెరుగుపరుచుకొనే విషయాన్ని ముడిపెట్టుకుని సమాజాన్ని కోలుకోలేని స్థితి లోనికి నెట్టివేస్తున్నారు. అరకొరగా స్వాతంత్ర్య ఫలాలను అందించాలనుకునే వారి ప్రతిఘటన అడవిలో ఆక్రందనగా మిగిలిపోతుంది. అవినీతి సామ్రాజ్యాల నిర్మాణాలకు వంతపాడుతూ సాగుతున్న ఈ జర్నలిజం నిజం వైపు నిలబడి సమాజాన్ని కాపాడుకోవాలి.. లేకుంటే మొదటి ముద్దాయిగా చరిత్రలో చెప్పుకోకపోయినా వారి మనసుల్లో దోషులం తామేనని దూషించుకుంటూ మిగిలిపోతారు.

ఇప్పటికైనా మనదేశ వార్తాప్రసార మాధ్యమాలు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవడానికి కంకణం కట్టుకోకపోతే.. పూర్తిగా నిర్వీర్యమైపోయిన సమాజంలో వారి ప్రచారాలు, ప్రయాసను ఎవరూ గుర్తించలేరు. మేలుకోకపోతే ముప్పుతప్పదు. గతం చెబుతున్న చరిత్రల అవశేషాన్ని నింపుకుని సమాజంకోసం బలమైన వేదికగా ఈ మాధ్యమాలు నిలబడాలి. ప్రజలకోసం తామున్నామని అన్యాయంపై కలబడాలి.

- Written By
భాను శ్రీమేఘన..
ట్విట్టర్ ఐడి : @ravikranthi9273

# ఆడబిడ్డలను కించపరిస్తే బలంగా సమాధానమిస్తాం

**అమరావతి, (జనస్వరం) :** రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సర్వ సాధారణమే... స్థాయి దాటి ఆడబిడ్డలపై వ్యక్తిగత దూషణలకు దిగి కించ పరిస్తే బలంగా సమాధానం చెప్పాల్సి ఉంటుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి రాయ పాటి అరుణకి– ప్రకాశం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే పక్కన ఉండేవాళ్ళు అర్థరాత్రి ఫోన్లు చేసి మానమర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడటం ఏం పద్ధతి? అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా సదరు ఎమ్మెల్యేకి రాయపాటి అరుణ తెలిపారని, ఆ విషయాన్ని ప్రసారం చేసిన మీడియాని బెదిరించే విధంగా కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ ఘటన విషయంలో ధైర్యంగా ఉండాలని అరుణకి ఫోన్ ద్వారా పవన్ కళ్యాణ్ చెప్పారు.

ఆడబిడ్డను వేధించిన ఘటనను ప్రసారం చేసిన మహా టీవీ, 99 టీవీ ఛానెళ్లపై కేసులు నమోదు చేయడాన్ని ఖండించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఒక్కటే తెలియచేస్తున్నామనీ, – మీ అనుచరులకు ఇది పద్ధతి కాదని చెప్పమని చెప్పారు. రాజకీయాల్లో విధివిధానాలపై మాట్లాడు కుంటాం... అంతే తప్ప వ్యక్తిగత దూషణలకు దిగడం ఆమోదయోగ్యం కాదన్నారు. మహా టీవీ, 99 టీవీ ఛానెళ్లపై పెట్టిన కేసులు ఉపసంహరించుకొని సమస్యకు ముగింపు పలకాలని సూచించారు.

### భవిష్యత్తు తరాలను కాపాడుకోవటానికి
# జనసేనను గెలిపించుకోవాలి

**అమరావతి, (జనస్వరం) :** అవినీతిపరులు, దోపిడీదారుల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి, భవిష్యత్తు తరాలను కాపాడుకోవటానికి జనసేన ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో బలంగా ప్రచారం చేస్తూ, జనసేన గెలుపే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్య కార్యకర్తలతో శనివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో నాగబాబు సమావేశమై మాట్లాడారు. రాష్ట్రంలో అమూల్యమైన వనరులు ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయడంలో, ప్రజా ఆమోద పరిపాలన అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. దోపిడీకి గురవుతున్న రాష్ట్ర ఆర్థిక వనరులు, ప్రకృతి సంపదను కాపాడే సమర్థత జనసేనకు మాత్రమే ఉన్నదన్నారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయడానికి జనసేన దగ్గర వినూత్నమైన ప్రణాళికలు ఉన్నా యని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే అవినీతి అనే పదమే వినపడకుండా ప్రజా ప్రయోజన పరిపాలన అందిస్తారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యే వరకూ నేనూ ఒక కార్యకర్తగా పని చేస్తానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా గ్రామీణ స్థాయిలో విస్తరించి పని చెయ్యాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యకర్తలు అంతా సమష్టిగా పని చేయాలని సూచించారు.

# జనసేన కౌలు రైతు భరోసాకు అమ్మసాయం

- పెన్షన్ డబ్బుల నుంచి రూ. లక్షన్నర విరాళం చెక్ అందించిన అంజనాదేవి
- పార్టీ కోసం మరో రూ.లక్ష విరాళం



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తండ్రి కొణిదెల వెంకట్రావు జయంతి సందర్భంగా తల్లి అంజనాదేవి పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర ప్రత్యేక నిధికి రూ. లక్షన్నర విరాళంతో పాటు పార్టీకి రూ. లక్ష విరాళం శనివారం సాయంత్రం హైదరా బాద్‌లో పవన్ కళ్యాణ్‌కి ఇందుకు సంబంధించిన చెక్కులను అంజనాదేవి అందచేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మా తండ్రి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి రిటైర్ అయ్యారు. పెన్షన్ డబ్బులను ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవ దానికి అమ్మ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఆయన అబ్కారీ శాఖలో పనిచేసేవారు. ఆయనకు వచ్చిన జీతంతోనే మేమంతా పెరిగాం. 2007లో ఆయన కాలం చేశారు. అప్పటి నుంచి అమ్మకు పెన్షన్ రావడం మొదలయ్యింది. పెన్షన్ డబ్బులను దాచి సహాయ కార్యక్రమాలకు ఇవ్వడం అమ్మకు అలవాటు. అందులో భాగంగానే ఇవాళ కౌలు రైతు భరోసా యాత్ర ప్రత్యేక నిధికి విరాళంగా ఇచ్చారు. పెద్ద మనసుతో ఆమె చేసిన ఈ పనికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**పాత పెన్షన్ స్కీమ్ ఎందుకు కోరుతున్నాను అంటే...**

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని నేను ఎందుకు కోరుకుంటానంటే అది మా ఫ్యామిలీకి భావోద్వేగంతో కూడుకున్నది. అందుకే సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్ విధానాన్ని తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని, ఉద్యోగులకు అండగా ఉంటామని తెలియజేస్తున్నాన"ని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి ఎ.వి. రత్నం పాల్గొన్నారు.

# ఒకసారి.. జనసేనకు అవకాశమివ్వండి

(మొదటిపేజీ తరువాయి)



నోటికొచ్చిన హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిపై ప్రజల పక్షాన ప్రశ్నిస్తుంటే సిటీఎన్ దత్తపుత్రుడు అని అంటున్నారు. మీరు అలా పిలిచినంత మాత్రాన నా ఒంటికి చిల్లులు పడిపోవు. మీరు ఎన్నిసార్లు పిలిచినా ఆది వాస్తవం కాదని ప్రజలకు కూడా తెలుసు. ఇంతకుముందు కూడా నేను చెప్పాను. నేను ప్రజలకు దత్తిపుత్రుడిని తప్పు మరెవరికి కాదని సీబీఐ దత్తపుత్రుడు అని నేను పిలిచిన మాట వాస్తవం.

**వైసీపీ ఇంకోసారి గెలిస్తే రాష్ట్ర వినాశనమే**

పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, అమ్మిన పంటకు సకాలంలో డబ్బులు రాకపోవడంతో ఇవాళ రైతాంగం క్రాప్ హాలిడే ప్రకటించింది. తూర్పు గోదావరి జిల్లాలో 12 మండలాలు, గుంటూరు జిల్లాలో 3 వేల ఎకరాలు, కడప, నెల్లూరు జిల్లాల్లో రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నారు. అన్నం పెట్టి రైరులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. దీనిపై మేము మాట్లాడితే జనసేన పార్టీ రైతులను రెచ్చగొడుతుంది అంటున్నారు. రైతులను రెచ్చగొట్టడానికి మాకేమైనా సరదానా? రైతుల్లో లేని కోపాన్ని తెప్పించగలమా? అలాగే పంటల బీమా కింద రూ. 7 వేల కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వం లెక్కలు చెబుతోంది. ఏ పంటకు ఎంత ఇచ్చారు... ఏ జిల్లాలో ఏ పంటకు ఇద్చారో చెప్పకుండా దాస్తున్నారు. సంక్షేమం పేరుతో ఈ మూడెళ్లలో దాదాపు 5 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చారు. ప్రజలకు ఇచ్చింది మాత్రం దాదాపు లక్ష నుంచి లక్షన్నర కోట్లు, మిగిలిన డబ్బు ఏమైందని కాగ్ ప్రశ్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. గుంటూరు దానెల్ కోసం సీఎంను కలుద్దామని రైతులు వెళ్లి వాళ్లను పోలీసులతో అడ్డుకున్నారు. ప్రకాశం జిల్లా నుంచి ఎందుకు వలసలు ఆగడం లేదు? వెలుగొండ ప్రాజెక్టు ఎందుకు పూర్తవ్వడం లేదు? రాజకీయ నాయకులు దగ్గర తప్పు ఎవరి దగ్గర ఎందుకు సంపద ఉండటం లేదు? ఇవన్నీ ఎప్పుడైనా ఆలోచించారా? చిన్నప్పుడు నేను పెరిగిన కనిగిరిలో ఇప్పటికీ ఫ్లోరైడ్ రక్కసి ఉందంటే మన కోసం పని చేసే ప్రజా ప్రతినిధులు సరిగా పని చేయడం లేదని అర్థం. ఒక్కసారి అవకాశం ఇచ్చి చట్టసభలకు పంపిస్తే మనల్ని ఇంకేం పీకలేరని వాళ్లకు గుండె ధైర్యం. అలా కాకుండా రీకాల్ వ్యవస్థ ఉంటి వీళ్లు ఇలా ప్రవర్తించే వాళ్లా? కనీసం వచ్చే ఎన్నికల్లో అయినా మనకోసం నిలబడే నాయకులను ఎన్నుకుందాం. అలా కాదని మళ్లీ వైసీపీకి అవకాశం ఇస్తే మాత్రం రాష్ట్రం సర్వనాశనం అవుతుంది.

**వచ్చే సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకమైనవి**

2024 సార్వత్రిక ఎన్నికలు దాలా కీలకమైనవి.





రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ధారించే ఎన్నికలు. జనసేన పార్టీ అదికారంలోకి వస్తే షణ్ముఖ వ్యూహంతో ముందుకు వెళ్తాం. అధికారంలోకి రాగానే యువతకు రెండున్నర లక్షల ఉద్యోగాలు తీస్తాం. తమ సొంత కాళ్ల మీద వాళ్లు నిలబడేలా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 10 లక్షల రుణం అందిస్తాం. ఎలా ఇస్తారని మీరు అడగొచ్చు. కొంతమంది అవినీతి నాయకులు లక్ష కోట్లు ప్రజాధనం తినేసినప్పుడు యువరకు ఎందుకు రూ.10 వేల కోట్లు పందలేం. అన్నం పెట్టే రైతు కన్నీరు తుడిచేలా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయం గిట్టుబాటు కాదు లాభసాటి అయ్యేలా మారుస్తాం. దసరా నుంచి ప్రజా సమస్యలపై రోడ్డు మీదే ఉంటాం. ఈ సారి నిండు మనసుతో జనసేన పార్టీకి అండగా నిలవాలని" కోరారు.

**జనసేనానికి అడుగడుగునా జన నీరాజనం**

కౌలు రైతు భరోసా యాత్ర కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లాకు పర్యటనకు వెళ్లిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ప్రతి అడుగులో అపూర్వ స్వాగతం లభించింది. డప్పు, చప్పుళ్లు, ప్రతి అడుగునా భారీ కటౌట్లతో పార్టీ శ్రేణులు స్వాగత తోరణాలు ఏర్పాటు చేశాయి. రైతుల పక్షాన నిలబడిన పార్టీ అధినేతను ఏటుకూరు వాసులు గజమాలతో సత్కరించుకున్నారు. పలువురు, జిల్లా సమస్యలపై పవన్ కళ్యాణ్‌కి వినతిపత్రాలు అందచేశారు.

**జనసేన నినాదాలతో మారుమోగిన పేట**

'ఏటుకూరు దాటి ప్రకాశం జిల్లా వైపు కదిలిన పవన్ కళ్యాణ్‌కి చిలకలూరిపేటలో మరో జనప్రవాహం ఆహ్వానం పలికింది. జనసైనికుల నినాదాల హోరుకు పేట దద్దరిల్లింది. ఆడపడుచులు వాహన శ్రేణికి ఎదురొచ్చి హారతులు ఇవ్వగా, పార్టీ శ్రేణులు మేళ తాళాలతో సందడి చేశాయి. పేటలో ప్రతి అడుగునా గజమాలలు పవన్ కళ్యాణ్‌ని అలంకరించేందుకు పోటీ పడ్డాయి.

**రాజుపాలెం జంక్షన్ వద్ద ఘన స్వాగతం**

రైతు భరోసా యాత్ర కోసం మార్టూరు, రాజుపాలెం జంక్షన్ వద్ద ప్రకాశం జిల్లాలోకి అడుగు పెట్టిన పవన్ కళ్యాణ్‌కి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో ఆ జిల్లా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ప్రతి అడుగునా గజమాలలుతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరినీ పలుకరించి, వారి సమస్యలు, తెలుసుకున్నారు. పరిష్కారానికి తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

**కౌలు రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తూ సాగిన యాత్ర**

ఏటికేడాది సాగు నష్టాలు మిగిల్చింది... అప్పులకు ప్పులు పెరిగిపోయాయి... ఇద్దరు ఆడ బిడ్డలు ఎదుగుతున్నారు... వారి చదువులు ఎలా? అప్పులు తీర్చే దారి ఏది? అన్న భయంతో ఉసురు తీసుకున్న కౌలు రైతు కష్టం... బిడ్డల భవిష్యత్తు కోసం





బాధ్యతతో బతుకు ఈడుస్తున్న ఆ రైతు భార్య... వారి కన్నీటి వ్యధలు ఆలకించి ఉబికి వస్తున్న దుఃఖాన్ని అదుముకుంటూ... ఆ కుటుంబానికి గుండెల నిండా ధైర్యం నింపుతూ... ఆ బిడ్డల భవిష్యత్ లక్ష్యాల బాధ్యత తీసుకుంటూ... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకాశం జిల్లాలో కౌలు రైతు భరోసా యాత్రలో ముందుకు సాగారు. వ్యవసాయంలో నష్టాల నేపథ్యంలో అత్మహత్యలకు పాల్పడిన 72 మంది కౌలు రైతు కుటుంబాలకు పార్టీ తరపున రూ, లక్ష చొప్పున అర్జిక సాయం అందచేశారు. ఈ యాత్రలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా, పర్చూరు. నియోజకవర్గం పరిధిలో రెండు కౌలు రైతుల కుటుంబాలను జనసేనాని స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. జనసేన పార్టీ తరపున రూ. లక్ష ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందచేశారు.

**నీలం రవికుమార్ కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక భరోసా**

డీగరమూడిలో మరో కౌలు రైతు నీలం రవికుమార్ కుటుంబానిదీ అదే కన్నీటిగాథ. వ్యవసాయం జీవితానికి సాయం వస్తుందని భావించి 30 ఎకరాలు సాగు చేశారు. ఏటికేడాది అప్పులు పేరుకుపోయిన నేపథ్యంలో ప్రాణాలు తీసుకున్నారు. ప్రకాశం జిల్లా కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా డేగరమూడిలో రవికుమార్ కుటుంబాన్ని పవన్ కళ్యాణ్ పరామర్శించారు.

**ఫీజు రీయంబర్స్మెంట్ ఆపేశారని చెప్పిన విద్యార్థులు.**

ప్రకాశం జిల్లా, పర్చూరు నియోజకవర్గం, చిమట వారిపాలెంలో యువకులు పవన్ కళ్యాణ్ వాహన క్రీజ్ వద్దకు వచ్చి వైసీపీ ప్రభుత్వ విధానాలతో తాము పడుతున్న కష్టాలు ఆయన దృష్టి తీసుకు వచ్చారు. ఫార్మా, పీజీ విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్మెంట్ ఈ ప్రభుత్వం పూర్తిగా నిలిపి వేసిందని చెప్పారు. ఉద్యోగాలు ఇస్తామని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఈ ప్రభుత్వం మోసం చేసిందని, తమ సమన్యల మీద గళం విప్పాలని కోరారు. విద్యా వ్యవస్థను ఈ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందని చెప్పారు.

**టీడీపీ హయాంలో కట్టిన ఇళ్లకు బిల్లులివ్వమంటున్నారు**

అదే గ్రామానికి చెందిన మేకా అరుణ అనే మహిళ తాము గత ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు, కట్టుకున్నామని, కట్టుకున్న ఇంటికి గర ప్రభుత్వం బిల్లు ఇవ్వకుండా ఎగ్గొడితే, ఈ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సమయంలో కట్టుకున్న ఇళ్లకు బిల్లులు ఇవ్వమని చెప్పారంటూ తన సమస్యను పవన్ కళ్యాణ్‌కి చెప్పుకున్నారు.

**దసరా తర్వాత మళ్లీ పేటకు వస్తా**
**– పవన్ కళ్యాణ్**

ఏటూకూరు, చిలకలూరిపేటల్లో తన కోసం గంటల తరబడి వేచి ఉన్న జనసమూహాన్ని ఉత్సాహపరుస్తూ పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం, యువత కోసం, ఆడపడుచుల అభ్యున్నతి కోసం రాజకీయాల్లోకి వచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి తన జీవితం అంకితమన్నారు. దసరా తర్వాత చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్త యాత్రలో భాగంగా మరోసారి చిలకలూరిపేటకు వస్తానని హామీ ఇచ్చారు.

## నారీస్వరం

## జనస్వరం - ప్రయాణం

ప్రజాస్వామ్యానికి జీవం పోసే నాలుగో స్థంభం లాంటివి పత్రికలు. మానవుని జీవితం తన చుట్టూ ఉన్న సమాజంతో ముడి పడి ఉంటుంది. నిత్యం జరిగే సంఘటనలు, విశేషాలను, వివాదాలను వార్తలుగా ఒక దగ్గర చేర్చి ఆ సమాచారాన్ని అందరికీ అందించేందుకు పత్రికలు రూపుదిద్దుకున్నాయి. ప్రపంచ వ్యాప్త సమాచారాన్ని చేర్చి, కూర్చి నేర్పుగా జనాన్ని ఆకట్టుకుంటూ ప్రాముఖ్యత పెంచుకుంటూ ఎన్నో పత్రికలు ప్రాణం పోసుకున్నాయి. వారం కిందటి వార్తను విశేషంగా చెప్పుకునే ప్రచురణ స్థాయి నుండి క్షణాలలో సమాచారం విశ్వ వ్యాప్త సంచలనాలను కంప్యూటర్ ద్వారా సృష్టించే సమాచార విప్లవంగా ఆధునికత సంతరించుకుంది. ఈ పత్రికలు వివేకంతో విషయ పరిజ్ఞానాన్ని, విలువలు నిండిన నిష్పక్షపాత ధోరణి లో, భావోద్వేగాలను, రాగ ద్వేషాలను అతీతంగా వివరించే సాధనంగా ఉండాలి. నేటి పత్రికా రంగంలో ఇవి ఆశించటం అత్యాశే అవుతుంది. సమాజ శ్రేయస్సుకు ఉపయోగ పడే విధానం మారిపోయి వ్యాపార దృక్పథం పెరిగింది. విపవాత్మక మార్పుల కారణంగా పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విలువలు వదిలేస్తున్నారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికి, అధికారంలో ఉన్న వారి అండ తప్పనిసరి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థలను వాడుకుంటున్నారు. వారి మెప్పు కోసం, ఆదాయం కోసం గన్ను కన్నా పదునైన ఆయుధం పెన్నును తాకట్టు పెట్టేస్తున్నారు. అబద్ధాల అక్షరాలు అలవోకగా రాసేస్తున్నారు. వివాదాలను సృష్టిస్తున్నారు. విలువలు మరిచి సంబంధం లేని వార్తలను సంచలనాలుగా చూపిస్తున్నారు. వీటికి తోడు సామాజిక మాధ్యమాల హెూరు 21వ శతాబ్దాన్ని కొత్త పుంతలు తొక్కించింది.

రాజకీయపరంగా పత్రికల స్థానం వివరించలేని స్థితి నిష్పక్షపాతంగా సమాచారం, విశేషాలు అందించాల్సిన పత్రికలు పక్షపాతం చూపుతూ కులానికి, పార్టీలకు కొమ్ము కాస్తూ డబ్బుకు దాసోహం అయి పోయి విలువల వలువలు విడిచి నిసిగ్గుగా వ్యవరిస్తున్నాయి. విమర్శలు ఉండవు, విజ్ఞత ఉండదు, విచక్షణ ఉండదు. సమాచార సాధనాలు కాస్తా జనం దృష్టి ఆకట్టుకునే ప్రచార సాధనాలుగా మారిపోయాయి. ఒక్కో పార్టీ కొన్ని వార్తా పత్రికలు, కొన్ని మీడియా ఛానళ్లు ఏర్పాటు చేసుకొని ప్రచార ఎత్తుగడలతో ప్రత్యర్థుల ను ఎదుర్కొంటున్నాయి. ధన బలం, అధికార బలం, మీడియా బలం ఉంటే ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. తప్పు కూడా ఒప్పుగా చూపించేస్తుంటారు. ముద్దాయిని కూడా మహానుభావుడిగా కీర్తిస్తుంటాయి. రెండు ముఖ్య రాజకీయ పార్టీల మధ్య మూడో పార్టీ జనసేన విషయానికి వస్తే ఎంత మంచి పనులు చేసినా వార్తలు వేయరు, ప్రసారం చేయరు.

జనసైనికులు నా ప్రచార సాధనాలు అన్న అధినేత మాట సామాజిక మాధ్యమాల వేదికగా బలమైన గళంగా మారి నిజం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన పార్టీ కొరకు ఒక చిన్న ప్రయత్నం ఈ పేపర్ గా వారం వారం వార్తల సమాహారంగా జనస్వరం ప్రారంభించారు. మనసున్న జనసైనికుల అండ, ఆర్థిక సహాయంతో పేజీలతో జనస్వరం మొదటి సంచిక 14 జూలై 2020 తేదీన ప్రతి ఆదివారం ప్రచురించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. కొందరు జనసైనికులు, వీర మహిళల స్వచ్ఛంద సహకారంతో వివిధ రకాల విషయాలపై, జనసేన పార్టీ పోరాటాలపై సంపాదకీయం అందిస్తున్నారు. అధినేత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఒక ప్రత్యేక సంచికను పుస్తకంగా మలిచారు. అధినేత పవన్ కళ్యాణ్ ప్రశంసలు పొందగలిగి విజయం సాధించిందనే చెప్పాలి. నూతన సంవత్సరం నుండి నారీస్వరం ద్వారా ప్రతి విషయంపై చిన్న పాటి విశ్లేషణలుగా రాస్తున్నాము. ఇప్పటికి 25 వారాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్నాము. మా చిన్న ప్రయత్నాన్ని, జనస్వరం ఈ వార పత్రిక ను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ఆధరాభిమానాలతో మరింత బలం పుంజుకుని పార్టీ అభివృద్ధికి పాటు పడతామని తెలియచేస్తున్నాం. రాజకీయాల్లో మార్పు కోరే అది నేత ఆశయ సాధనలో మేము చేస్తున్న మా వంతు నిస్వార్థ ప్రయత్నాన్ని ఆశీర్వదించండి.

– టీం నారీస్వరం

# వైసీపీకి భయం పట్టుకుంది

## చిత్తూరు జిల్లా జనసేన నాయకులు



**తిరుపతి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై నిన్న పేర్నినాని చేసిన వ్యాఖ్యలకు దీటుగా జనసేన నాయకులు జిల్లా అధ్యక్షులు డా. హరి ప్రసాద్, తిరుపతి ఇంఛార్జ్ కిరణ్ రాయల్, పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు పగడాల మురళి, ఆకేపాటి సుభాషిని, మునస్వామి, కీర్తన, లక్ష్మి, పార్థు, కిషోర్, లోకేష్, మనోజ్ తదితరులతో కలిసి సోమవారం ఓ ప్రైవేట్ హోటల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు చేయలేనిది మా అధినేత పవన్ కళ్యాణ్ తన కష్టార్జితంతో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన 3000 మంది కౌలు రైతులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సాయం చేస్తుంటే చూసి సహించలేక కుట్ర బుద్ధితో విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి నానిని ఒకటే అడుగుతున్నాం అసలు మీకు విలువలు ఉన్నాయా, మీకు మీ ఇంట్లో విలువ లేదు, నువ్వు భజన చేస్తున్న మీ పార్టీలో కూడా విలువ లేదు, విలువ లేని మనిషి నువ్వు నీ గురించి మాట్లాడడం మా కర్మ అని అన్నారు. గతంలో జగన్ వేసిన కుక్క బిస్కెట్లు తిని మా పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే నీకు మంత్రి పదవి పోయింది అన్న విషయాన్ని మరిచిపోతున్నారని, రాబోయే రోజుల్లో మీకు టికెట్ రావాలని మళ్లీ మా పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తున్నారు కానీ ఈసారి మీకు టికెట్ కూడా రాదని పొత్తుల గురించి క్లారిటీ ఇచ్చారని ప్రతిసారి మీరు సింగల్ గా రండి సింగల్ గా రండి మేము సింహంలా సింగిల్‌గా వస్తామని అంటున్నారు. ఈసారి మీ సింహాన్ని ప్రజలు బోనులో పెడతారని రైతు భరోసా యాత్రలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం మిలా ల్యాండ్, సాండ్, లిక్కర్ మాఫియాలలో సంపాదించిన డబ్బులు కాకుండా సొంత నిధులతో రైతులకు సహాయం చేస్తున్నారన్న విషయం గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు. మమ్మల్ని ప్రత్యేకహోదా తీసుకొని రావాలని అంటున్నారు మరి 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న మీరు ఏం చేస్తారు మా ఇళ్ళల్లో పాచి పని చేస్తారా అని అన్నారు. అదేవిధంగా 2014లో స్పెషల్ స్టేటస్ కోసం మోడీకి ఎదురు తిరిగిన ఒకే ఒక నాయకుడు మా నాయకుడు అని మాట తప్పుడు మడమ తిప్పుడు అని 22 మంది ఎంపీలు ఉన్నప్పటికీ మీరు ఏం చేశారని ప్రశ్నిం చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అంటే వారికి బాటిల్ రూపంలో గోల్డ్ మెడల్‌లను ప్రెసిడెంట్ మెడల్ అనే దాని అర్థం కూడా తెలియ కుండా యువతకు అందిస్తున్నారని మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కాదు, పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్నా రని, భవన నిర్మాణ కార్మికుల వైపు, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని యువతకు జాబ్ క్యాలెండర్ ఇవ్వాలని యువతకు, రైతులకు, ప్రజలకు అండగా నిలబడిన నాయకుడు అని గుర్తు చేశారు. బకాసు రుడు లాంటి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని, అక్టోబర్ 5 నుంచి బస్సు యాత్ర పేరుతో తిరుపతి నుంచి పవన్ కళ్యా ణ్ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారని, మా నాయకుడు ప్రజలకు మత్రమే దత్త పుత్రుడు అని రాబోయే ఎన్నికల్లో 151 సీట్లును 15 సీట్లుకే జన సేన పరిమితం చేయబోతోందని జోస్యం చెప్పారు.

## విజయనగరంలో "నేను నా నియోజకవర్గ ప్రజలు"



**విజయనగరం (జనస్వరం) :** కొండకరకాం గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జి పాలవలస యశస్వి గారు పాదయాత్ర చేశారు. అలాగే వైసీపీ ప్రభుత్వం వలన ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలు పరిష్కారం చేసే దిశగా పోరాటం చేస్తానని ప్రజలకి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు లాలిశెట్టి రవితేజ, యువజన నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్, నియోజకవర్గ నాయకులు పతివాడ చంద్ర శేఖర్, మండల నాయకులు బొబ్బది చంద్రు నాయుడు, కొండకరకం గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం



**ఎచ్చెర్ల, (జనస్వరం) :** స్థానిక సూర్యనారాయణ పురం గ్రామానికి చెందిన నడు పూరు ప్రభాకర్ (22) అనే జనసైనికుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ బాధితుడిని పరామర్శించి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున, కాంతిశ్రీ తరపున వైద్యం నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం ఆ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళ నాగమణి, లావేరు మండల నాయకులు కాకర్ల బాబాజీ, శంకర్, నాని, నీలం నాయుడు, నారాయణరావు, శ్రీరామ్, శ్రీను (ఎంఎస్), రమేష్, సూర్యారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కొత్తవలసలో జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ



**కొత్తవలస, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గం ఆమదాలవలసల మండలం గరమెళ్ళ కొత్తవలస గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడ జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో పాల్గొని కార్యకర్తలని, వీరమహిళలని ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ప్రసంగించారు. ముఖ్యంగా చెరుకు సమస్యలు గురించి తెలుసుకొని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి గ్రామంలోని 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి జడ్పీటీసీ అభ్యర్థి పైడి మురళీ మోహన్, బాల మురళి, గణేష్, రాజశేఖర (మైఖెల్), శ్రీను, ప్రసాద్, కోటి, మిన్నరావు, రాం బాబు, అప్పలరాజు, సింహాచలం, జనసైనికులు తదితరులు పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం చేశారు.

## తిరువూరులో చేరికలు



**తిరువూరు, (జనస్వరం) :** ఉమ్మడి కృష్ణాజిల్లా తిరువూరు నియోజకవర్గం విస్స న్నపేట మండలంలో విస్సన్నపేట మండల అధ్యక్షులు షేక్ యాసిన్ ఆధ్వర్యంలో విస్సన్నపేట పంచాయతీ నుండి రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, పెన్నా కృష్ణ కో- ఆర్డినేటర్ రావి సౌజన్య సమక్షంలో జనసేనపార్టీ సిద్ధాంతాలు నచ్చి 60 కుటుంబాలు జనసేనపార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మానాబోలు శ్రీనివాసరావు, తిరువూరు నియోజకవర్గ నాయకులు, విస్సన్నపేట మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కంబరవలసలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**పాలకొండ (జనస్వరం) :** వీరఘట్టం మండలం కంబరవలస గ్రామంలో జనసేన పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మత్స పుండరీకం జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్తలకు 5 లక్షల రూపాయల జనసేన బీమా కిట్స్ పంపిణి చేశారు. అనంతరం క్రియాశీలక సభ్యులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. మత్స పుండరీకం మాట్లాడుతూ జనసేన పార్టీకి ప్రజలకు క్రియాశీల సభ్యులు వారధిగా నిలవాలని జనసేన పార్టీ సిద్ధాంతాలను ఇంటి0టికి చేరవేసే విధంగా అందరూ కృషి చేయాలని, ప్రతి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులంతా కలిసికట్టుగా ఒకే లక్ష్యంతో పని చేయాలని కోరారు. జనసేన పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లలని, జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని కోరారు. కంబరవలస గ్రామ జనసైనికులు దండేల చందు మాటలాడుతూ పవన్ కళ్యాణ్‌ని ప్రాణప్రదంగా ప్రేమించే కార్యకర్తల్ని జనసేన అధ్యక్షులు కూడా అదేవిధంగా ప్రేమిస్తారని అన్నారు. గొడబ మహేష్ మాటలాడుతూ క్రియాశీలక సభ్యత్వం ద్వారా ప్రమాద జరిగినపుడు మెడికల్ బిల్స్ కు రూ.50 వేలు అలాగే వ్యక్తిని కోల్పోతే వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చినపుడు వారికి ఎంతో అది ఆసరాగా నిలబడుతుందన్నారు. దండేల సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల 50 వేల మంది క్రియాశీలక సభ్యులతో పటిష్టమైన ప్రణాలికలతో రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు తథ్యం అని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కంబరవలస గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు కలమట పోలిష్, దండేల వంశీ, బోను సింహాచలం, సాకేటి కృష్ణమూర్తి, ఆనందరావు, దండేల మహేష్, కొమెజు సుధ, చంద్రశేఖర్, జనసైనికులు పాల్గొన్నారు.

## సీతానగరంలో జనసేన కార్యాలయ ప్రారంభోత్సవం

**విజయనగరం (జనస్వరం) :** ఉమ్మడి విజయనగరం జిల్లా, పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండల కార్యాలయ ప్రారంభోత్సవం, నియోజకవర్గ జనసైనికుల కోలాహలం మధ్య జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి, గేదెల సతీష్, మ(్రా)పు సురేష్, ఎన్ని రాజు, భారతీయుడు, వీరమహిళలు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ఉరదాళ్ళపాలెంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**తణుకు (జనస్వరం) :** అత్తిలి మండలం ఉరదాళ్ళపాలెం గ్రామంలో గ్రామ జనసేన నాయకులు గోలి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన పార్టీ క్రీయశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తలపెట్టిన కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్స్‌ని ముఖ్య అతిథులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్స్ ని అందించిన టీం పిడికిలి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై రానున్న రోజుల్లో మన పార్టీ ద్వారా జనసైనికులు అందరూ కలిపి ఒక కార్యచరణ రూపొందించుకుని మనమంతా ఆ సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుదామని తెలియజేశారు. పార్టీని మన గ్రామంలో మరింత బలోపేతం అయ్యే దిశగా ఇప్పటినుంచి ప్రతి ఒక్క క్రీయశీలక సభ్యుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి అన్నెం విశ్వప్రభు, తణుకు నియోజకవర్గ జనసేన నాయకులు అడ్వకేట్ అనుకుల రమేష్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో జనసేనలోకి చేరికలు



**విశాఖపట్నం (జనస్వరం) :** యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన 150 మందికి పైగా వైసీపీ, టీడీపీల నుండి జనసేనాని సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి ఇంఛార్జ్ సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే పవన్ కళ్యాణ్ సీఎం కావలసిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం పవన్ కళ్యాణ్ వైపు చూస్తూన్నారన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులు తరానికి ఒక్కరు మాత్రమే పుడతారన్నారు. ప్రతి కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవడం చూసి దేశమే ఆయన కోసం మాట్లాడుతుండటం చూసి వైసీపీ గడప గడపకు అని ప్రజల్లోకి ప్రతి గడపలోను చెంపదెబ్బలు చీపురులతో ఛీత్కారాలుతో ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేక ప్రశ్నిస్తున్న ప్రజలపై కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నూకన్నదొర, ఉరిటి నానాజీ, నానిపల్లి సన్యాసి రావులు పాల్గొన్నారు.

# జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి

- ఓడిపోయినా ప్రజల బాగోగుల కోసం పోరాడుతున్నారు
- యువత, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు, అన్ని వర్గాల వారికి అండగా నిలబడ్డారు
- చంద్రబాబుని చూసారు, జగన్‌ని చూసారు, ఈసారి పవన్ కళ్యాణ్‌ని సీఎంగా చేసుకుందాం
- అవినీతి లేని పాలన అందిస్తూ ప్రజలకు కాపు కాస్తారు
- పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట ఇంటింటికీ తిరిగి ప్రజాసమస్యలు అధ్యయనం చేసే కార్యక్రమం 35వ రోజున స్థానిక 4వ డివిజన్ మైపాడు రోడ్డు సత్యనారాయణపురం, నేతాజీ నగర్ ప్రాంతంలోని పలు వీధులలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలుకరించిన కేతంరెడ్డికి పలువురు తమ సమస్యలను విన్నవించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న సుమారు మూడు వేల కౌలు రైతు కుటుంబాలకు అండగా ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలను పవన్ కళ్యాణ్ తాను కష్టపడి సంపాదించిన దాంట్లో నుండి ఇస్తున్నారని తెలిపారు. నిన్న ఒక్క రోజే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 74 కౌలు రైతు కుటుంబాలకు సాయం అందించారని తెలిపారు. అధికారం లేకపోతేనే ప్రజలకు ఇంతలా అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ రేపటి రోజున అధికారం వచ్చాక ప్రజల్ని ఎంత బాగా చూసుకుంటారో అర్థం చేసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినా కూడా ఏమాత్రం నిరుత్సాహం చెందకుండా ఈ మూడేళ్ళ పాటు రాష్ట్రంలోని యువత, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ఇలా అన్ని వర్గాల వారికి అండగా పవన్ కళ్యాణ్ నిలబడ్డారని తెలిపారు. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని దోచేసే వ్యక్తి కాదని, ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్ర సమస్యలన్నీ తీర్చేసే శక్తి పవన్ కళ్యాణ్ అని కేతంరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రిగా చంద్రబాబుని చూసారని, జగన్‌ని చూస్తున్నామని, బడుగు బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పులు కనిపించాయా అని ప్రశ్నించారు.
ఈసారి ఎన్నికలు ఎప్పుడు జరిగి నా ప్రజలందరూ తమ ఆశీస్సులు అందించి పవన్ కళ్యాణ్‌కి ముఖ్యమంత్రిగా ఒక్క అవకాశం ఇవ్వాలని, అవినీతి లేని పాలన అందిస్తూ ప్రజలకు కష్టం అనేది తెలీకుండా పవన్ కళ్యాణ్ కాపు కాస్తా రని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయం

### జనసేన నాయకులు కణితి కిరణ్



**టెక్కలి, (జనస్వరం) :** గ్రామ స్థాయిలో జనసేన బలోపేతమే ధ్యేయంగా కోట బొమ్మాళి మండలంలోని చిన్న హరిచంద్రపురం గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టెక్కలి జనసేన పార్టీ ఇం చార్జ్ కణితి కిరణ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకో వలసిన చర్యలను వివరించారు. అలాగే జనసేన పార్టీ సభ్యత్వ కిట్లను పంపిణి చేసారు. త్వరలోనే గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల్లో జనసేనను బలో పేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిశ్చంద్రపురం పంచాయతీ లోని సాలిపేట, ఉప్పారపేట, బాపన్నపేట గ్రామ జనసైనికులు, హరిచంద్ర పురం-2 ఎంపీటీసీ అభ్యర్థి ఇలపండా రమేష్, కొత్తూరు హరి, చిరంజీవి, త్రివేణి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సహం



**విశాఖపట్నం (జనస్వరం) :** తుని నియోజకవర్గనికి చెందిన యువ శాస్త్రవేత ఇండియన్ బుక్ అఫ్ రికార్డు సాధించిన తిరుమనీడి సాయి యొక్క ప్రతిభను కాపునాడు శ్రీనివాస్ ద్వారా గుర్తించిన ఉత్తరాంధ్ర జనసేన సీనియర్ నాయకులు ముక్క శ్రీనివాస్ చిరు సత్కారం చేశారు. ముక్కా శ్రీను సాయి తో మాట్లాడుతూ భవిష్యత్తులో నీకు నేను అండగా ఉంటానని భరోసాని చ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏళ్లు గడుస్తున్నా నిర్వాసితులకు న్యాయం జరగలేదు

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత



**చిత్తూరు, (జనస్వరం) :** హంద్రీనీవా కాలువకు శ్రీనివాసపురం, తాడేపల్లి జలాశయాలతో పాటు గుంటి వారి పల్లె, మదనపల్లె మండలంలో నిర్మించిన కాలువ వల్ల నివాసాలు కోల్పోయిన నిర్వాసితులు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గుంటి వారి పల్లె గ్రామాలకు చెందిన 33 మంది నిర్వాసితులు 2012 నుండి తమకు న్యాయం చేయాలని పోరాడుతున్నారు. వీరికి 4.50 కోట్లతో అన్ని వసతులు కల్పించాల్సి ఉండగా ఇంత వరకు వీరికి ఎలాంటి సాయం అందలేదు, కల్పించలేదు. దీనిని సాధించుకోవడానికి నిర్వాసితులు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయితే అధికారులు మాత్రం వీరికి ఈ ప్యాకేజీ మంజూరు కాలేదని చెబుతుండగా మంజూరైనట్లు తమ వద్ద ఉన్నాయని నిర్వాసితులు చెబుతున్నారు. వేసవి జలాశయం నిర్మాణంలో గుత్తి వారి పల్లి ముంపునకు గురవుతుందని ఇళ్లను ఖాళీ చేసి వెళ్తే ఆర్ అండ్ బి ప్యాకేజీ కింద అన్ని వసతులతో ఇళ్లు కట్టిస్తామని అధికారులు చెప్పారు. దీనికి సంబంధిం శ్వేత పత్రం కూడా ఇచ్చారు. ఆర్ అండ్ బి ఆర్ ప్యాకేజీ కింద అమలు చేయాలని 2012 నుండి నిర్వాసితులు పోరాడుతున్నారు. పలుసార్లు అధికారులకు అర్జీలు ఇచ్చిన న్యాయం జరగలేదని నిర్వాసితులు వాపోతున్నారు. వెంటనే వీరికి న్యాయం జరగాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత తెలిపారు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు పరిహారం అందించాలి

### అనంతపురం జిల్లా జనసేన నాయకులు



**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకుని మరణించిన కౌలు రైతుల కుటుంబాలకు 7 లక్షల రూపాయలు పరిహారం ప్రకటించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపు రం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ గ్రీవెన్స్ లో అనంతపురం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. సీఎం జగన్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లాకు వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ 1 లక్ష రూపాయలు సహాయం చేసిన కౌలు రైతులను వారు కౌలు రైతులే కాదని రైతులను అవమానించే విధంగా మాట్లాడారు. తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలి. లేకపోతే అనంతపురం జిల్లా పర్యటనకు సీఎం వచ్చినప్పుడు తప్పకుండా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఇంచార్జ్ ఆకుల ఉమేష్, రాప్తాడు ఇంచార్జ్ పవన్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భవాని రవి కుమార్, రాయలసీమ ప్రాంతీయ మహిళ కమిటీ సభ్యులు శ్రీలత, పసుపులేటి పద్మావతి, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇంఛార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన



**విజయనగరం (జనస్వరం) :** గజపతినగరం నియోజకవర్గం పలు గ్రామాలలో పాదయాత్రలో భాగంగా కేఎస్ఆర్ పురం, లింగలవలస గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ పాదయాత్ర చేపట్టారు. చేసి వైసీపీ ప్రభుత్వం వలన ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలు పరిష్కారం చేసే దిశగా పోరాటం చేస్తానని ప్రజలకి భరోసా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## అడుక్కోగుంత, గజానికో గొయ్యి.. "గుంతలు పూడ్చండి" మహాప్రభో..!

### జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం ప్రధాన కూడలైన జిల్లా కలక్టరేట్ నుంచి కామాక్షి నగర్ మీదుగా అయ్యన్నపేట జంక్షన్ వరకు రోడ్డు అంతా అస్తవ్యస్తంగా గుంతలు ఉండటంతో వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేనపార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన రహదారి సహాయక ఇంజనీర్ కె.వి.ఎల్. నంసింహారావుకు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బాలు మాట్లాడుతూ విజయనగరం జిల్లా కలక్టరేట్ కార్యాలయం నుండి అయ్యన్నపేట జంక్షన్ కు వెళ్లే వయా తాటిపూడి రహదారి మొత్తం చాలా దారుణంగా మారిందని, అటువైపుగా వెళ్లే వాహన చోదకులు అవస్థలు వర్ణనాతీతమని, ఎన్నో ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఈ రహదారి దర్శనం ఇస్తుందని.. జిల్లా కేంద్రంలో అందునా కలెక్టర్ కార్యాలయం సమీప రహదారులను కూడా బాగు చేయకుండా జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహిస్తున్నారని, అందు మూలాన ఈ సమస్యను తీసుకు రావడం కోసం ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నామని తెలిపారు. అలాగే అదే దారిలో కామాక్షి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ వద్ద కనీసం వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్స్ వేయాలని అక్కడ విద్యార్థుల తలిదండ్రుల తరఫున మేము మీకు తెలియజేస్తున్నామని, స్కూల్ తెరిచే సమయంలో అలాగే స్కూల్ విడిచాక విద్యార్థులతో అక్కడ ఉన్న దారంతా కాస్త గందరగోళంగా ఉంటుందని, ఆ దారిలో వెళ్లే వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల విద్యార్థులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, అందు మూలాన స్కూల్ వద్ద మరియు అయ్యన్నపేట జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయాలని కోరుతున్నామని తెలిపారు. కొద్ది నెలలుగా జిల్లాలో అనేక రహదారులు అస్తవ్యస్తంగా మారాయన్న సంగతి ప్రజలందరి కీ విధితమేనని అనేకమార్లు వినతి పత్రాలు ఇస్తున్నా సరైన స్పందన ప్రభుత్వం నుండి కరువైందని వాపోయారు. ఇప్పటికైనా ఈ రహదారులు మరమ్మత్తులు చేసి ప్రజల అసౌకర్యాన్ని తీర్చాలని జనసేన తరఫున డిమాండ్ చేస్తున్నామని లేదంటే రోడ్లు మరమ్మతులు చేపట్టేవరకు జనసేన పార్టీ ప్రజలపక్షాన పోరాడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు లోపింటి కళ్యాణ్, డాక్టర్ ఎస్. మురళీమోహన్, కొయ్యాన లక్ష్మణ్, యాదవ్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాలన్నీ పంపిణీ చేయాలి

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు

**బాపట్ల, (జనస్వరం) :** గుంటూరు జిల్లా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి కూడా బాపట్ల నియోజకవర్గంలో దివ్యాంగులకు సహాయం కూడా చేయకుండా ఇప్పుడు ఇంటింటికి తిరుగుతూ దివ్యాంగులకు ఒక ట్రై సైకిల్ ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్న డిప్యూటీ స్పీకర్‌గా బాపట్లలోని శిథిలావస్థలో ఉన్న దివ్యాంగుల ఉపకరణాలన్నీ వెంటనే పంపిణీ చేయకుండా బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతిని బాపట్ల జనసేన పార్టీ దివ్యాంగులు జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, గంటా నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులు శాంతియుత ధర్నా, జనసేన మద్దతు



**నక్కపల్లి (జనస్వరం) :** నక్కపల్లి మండలో హెటిరో రసాయన మందుల పరిశ్రమ వ్యర్ధజలాలను మూడు అడుగుల పైప్లైన్ ద్వారా సముద్రంలోకి వదలడానికి నిర్మాణం పనులు చేయుటకు వ్యతిరేకంగా 200వ రోజుల నుంచి రాజ య్యపేట, పెద్దతీనార్ల మత్స్యకారుల ధర్నా చేస్తున్నారు. ఈ ధర్నాకి పాయక రావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ మరియు జనసేన మత్స్యకార కమిటీ, అఖిలపక్ష నాయకులు సంఘీభావం తెలిపింది. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మాట్లాడుతూ ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ప్రైవేట్ కంపెనీలు వ్యవహరిస్తే నిలదీయడానికి జనసేన వెనుకాడదు వేయదన్నారు. హెటిరో కంపెనీ వారు వెంటనే పైప్ లైన్లు తొలగించి అక్కడున్న మత్స్య సంపదను కాపాడాలని హెటిరో కంపెనీని శివదత్ కోరారు. ధర్నాలో పాల్గొన్న జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మిడి నాయకర్, మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర ప్రధాకార్యదర్శి మూగి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, మత్స్యకార కార్యవర్గ సభ్యుడు ఉమ్మిడి సంజీవరావు, జనసైనికులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### గుంటూరు జనసేన నాయకులు



**గుంటూరు (జనస్వరం) :** ప్రజారోగ్యం కాపాడుతూ, నిత్యం సమాజ పరిశుభ్రత కోసం పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అన్నదాసు వెంకట సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం నుండి స్థానిక కలెక్టరేట్ వద్ద గుంటూరు మున్సిపల్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమి ఉదయ్ కుమార్, సోమి శంకరరావు నేతృత్వంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. అన్నదాసు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మ్యానిఫెస్టోలో పొందుపరచిన విధంగా కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, వారంలో ఒకరోజు తప్పనిసరిగా సెలవు ప్రకటించాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సచివాలయ సెక్రటరీల పరిధిలో కాకుండా శానిటరీ ఇన్స్పెక్టర్ పరిధిలోనే కార్మికులను కొనసాగించాలని, క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వాలని, బకాయి పడిన హెల్త్ అలవెన్సులు, కరోనా సమయంలోని జీతాలను విడుదల చేయాలని కోరారు. అమ్మవడి వీరికి కూడా వర్తింపజేయాలని, అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన రేడియం జాకెట్లు, మాస్కులు, గ్లోవ్స్, చెప్పులు, శానిటైజర్లు అందజేయాలని, తరచుగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ వారికి మందులు పూర్తి ఉచితంగా అందజేయాలని కోరారు. కోవిడ్ సమయంలో తీసుకున్న కార్మికులను మరలా పనిలోకి తీసుకోవాలని, ఏ కార్మికునికి ప్రమాదం జరిగితే వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దీక్షా శిబిరాన్ని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, గుంటూరు నగర జనసేన పార్టీ కార్యదర్శులు తోట కార్తీక్, బొడ్డుపల్లి రాధాకృష్ణ, గుండాల శ్రీనివాసరావు, పుల్లంశెట్టి ఉదయ్ కుమార్, బండారు రవీంద్ర కుమార్, మిద్దె నాగరాజు, గుంటూరు రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం సురేష్, నాయకులు ఆకుల సాయి, సతీష్, శ్రీనివాస్, ఫణీంద్ర శర్మ, కార్మిక సంఘం నాయకులు అజయ్, విజయ్ తదితరులు సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## రైతన్నకు అండగా జనసేనపార్టీ

### జనసేన వీరమహిళ కాంతి శ్రీ



**ఎచ్చెర్ల (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతి శ్రీ అన్నదాతకి జనసేన అండగా ఉంటుందని చెప్పడానికి తాళ్లవలస, లావేరు, వెంక టాపురం మూడు పంచాయతీల్లో పొలంలో పని చేస్తున్న రైతులు కలవడానికి నేరుగా పొలంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా కాంతి శ్రీ రైతులతో మాట్లా డుతూ కౌలు రైతుల కోసం పవన్ కళ్యాణ్ సొంతంగా తన కష్టార్జితంలో నుంచి 30 కోట్ల రూపాయలు ఇచ్చిన విషయం జనసేన పార్టీలో రైతుల కోసం పొందుపరిచిన మేనిఫెస్టో గురించి వివరించారు. అలాగే రైతు పక్షాన జనసేన పార్టీ నిలబడుతుందని తెలియజేశారు. కాంతి శ్రీ రైతులు మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు సబ్సిడీలు లేవు, ఈ వైసీపీ ప్రభుత్వం పూర్తిగా రైతుల్ని కష్టాల్లోకి నెట్టేసిందని రైతులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో లావేరు మండల నాయకులు కోల రాజేష్, కాకర్ల బాబాజీ, శ్రీను, కోటి, సతీష్, నీలాం నాయుడు, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి : పత్తికొండ జనసేన నాయకులు



**పత్తికొండ, (జనస్వరం) :** పత్తికొండ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని కలిసి సులబ్ కాంప్లెక్స్‌లు పత్తికొండ టౌన్‌లో నిర్మించాలని జనసేన పార్టీ తరపున వినతి అందజేశారు. పత్తికొండ పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో, సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గతంలో గ్రామపంచాయతీ అధికారులకు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటుచేయాలని జనసేన పార్టీ తరపున వినతి పత్రం అందజేశామన్నారు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణమోహన్ పంచాయతీ అధికారులు అంబేద్కర్ సర్కిల్ నందు సులబ్ కాంప్లెక్స్ నిర్మించడం కోసం ఏర్పాట్లు చేశారు. సులబ్ కాంప్లెక్స్ రూమ్ నిర్మించబోతున్నమని, గతంలో పత్తికొండలో పనిచేసిన ఈవో మాకు తెలియజేశారు. కానీ ఇప్పుడు నిర్మిస్తున్న రూము ఇతర వాటికి ఏర్పాటు చేస్తున్నారని, మా దృష్టికి వచ్చింది. కావున అంబేద్కర్ సర్కిల్లో సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో, ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో ప్రస్తుతం నిర్మిస్తున్న రూము సులబ్ కాంప్లెక్స్ కేటాయించాలని, ప్రస్తుతం పత్తికొండ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన నరసింహులు కి వినతి అందజేశారు. ఇప్పుడు నిర్మిస్తున్న రూము సులబ్ కాంప్లెక్స్‌కు నిర్మించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు ఇస్మాయిల్, జానీ, అనిల్, ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు అండగా ఉంటాం

### జనసేన నాయకులు శివాజీ

**మడకశిర (జనస్వరం) :** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు సదరం సర్టిఫికెట్ కోసం వికలాంగులు అనేక ఇతర దూర ప్రాంతాల నుంచి వచ్చి అనేక తీవ్రమైన ఇబ్బందుల పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య వైఖరితో సతమతమవుతున్నారు. ఉరవకొండ, కళ్యాణదుర్గం, కంబదూరు, బత్తలపల్లి, తాడిపత్రి అనేక ఇతర దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పట్ల తమ ఆందోళనలో తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండల జనసేన అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున ఈ వికలాంగులకు మద్దతు తెలుపుతూ సమస్యలు పరిష్కరించే విధంగా ఏ పార్టీ వ్యక్తులైనా రాజకీయాలు చేయాలి. కానీ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాజకీయం చేయకూడదు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి అవకాశం చేయాలని లేనిపక్షంలో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. చిన్నారి మృతి అకాల మరణం చెందిన ఆ విషయాన్ని ఎంతో చింతిస్తున్నామన్నారు. అందుకోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి వికలాంగులకు సర్టిఫికేట్లు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించే విధంగా జనసేన పార్టీ కార్యాచరణ చేపట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## 9 టేకు చెట్లు మాయం

**- బాధ్యులపై చర్యలు తీసుకోండి**

**- ఎంపీటీసీ అనురాధ డిమాండ్**



**రాయవరం, (జనస్వరం) :** మండలంలోని చెల్లూరు గ్రామ శివారులో 9 టేకు చెట్లు మాయం అయ్యాయని ఎంపీటీసీ అనురాధ ఆమె స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వివరించారు. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. చెల్లూరు గ్రామ శివారులో సర్వే నెంబర్ 176లో ఉన్న సుమారు రూ.5 లక్షలు విలువచేసే 9 టేకు చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ పంచాయితీ అధికారుల అనుమతి లేకుండా నరికివేశారన్నారు. దీనిపై చర్యలు కోరుతూ పిర్యాదు అధికారులకు చేశామని పేర్కొన్నారు.

## కొత్తపల్లిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం




**కృష్ణా (జనస్వరం) :** కైకలూరు నియోజకవర్గంలో ముదినేపల్లి మండలం కొత్తపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. కొత్తపల్లిలోని ఆంజనేయస్వామి గుడిలో జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ జండా ఆవిష్కరణ చేసిన పాదయాత్రగా భారీ జనాసమూహంతో రోడ్లు కిటకిటలాడాయి. అనంతరం డా. బీ ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాలర్పించారు. ఆయన మాట్లడుతూ కొత్తపల్లి జనసైనికుల సేవలు మరువలేనివని ఇదే ఉత్సాహంతో మరింత ముందుకు సాగాలని, అలాగేఅన్ని గ్రామాలు కూడా కొత్తపల్లి జనసైనికులని ఆదర్శంగా తీసుకుని నిత్యం ప్రజల్లో ఉండాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నూటికినూరు శాతం జనసేన పార్టీ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు, అన్ని కులాలు వారు బడుగు బలహీనవర్గ ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ గారిని గెలిపించుకుంటామని విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజక వర్గంలోని రాష్ట్ర కార్యవర్గం, 4 మండలాల జిల్లా కార్యవర్గం, మండల కార్యవర్గం, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతపై ఫిర్యాదు



**ఒంగోలు, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయ పాటికీ అర్ధరాత్రి మద్యం సేవించి, ఫోన్ కాల్స్ చేసి అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నాయకుడి మీద ఫిర్యాదు చేశారు. ఆమె వెంట ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యులు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్, పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, నవీన్ పవర్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, నజీర్, సుభాని, 38వ డివిజన్ అధ్యక్షులు అలా నారాయణ, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, వీర మహిళ కళ్యాణి, ప్రోగ్రామ్స్ కమిటీ మెంబెర్స్ బొందిల మధు, నాని తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం విడుదల చేయాలి

### జనసేన నాయకులు వడ్డిపిల్లి శ్రీనివాసరావు



**ఎచ్చెర్ల, (జనస్వరం) :** లావేరు మండలం కోత్తకుంకాం, పైడియ్యవలస గ్రామంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో కోత్తకుంకాం సచివాలయంలో మంగళవారం రైతుల సమస్యలపై రైతులకు పంటకు నష్టపరిహారం ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అడగడానికి ఏఓ దగ్గరకు వెళితే అయిన లేని కారణంగా డిజిటల్ అసిస్టెంట్ దగ్గరకు వెళితే ఆమె సరైన వివరణ ఇవ్వలేదు. ఆమెపై లీగల్ గా మేము మీపైన కేసులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. మాకు వివరణ ఇచ్చే వరకూ రైతులకు న్యాయం చేసే వరకూ పోరాడుతామని లావేరు మండలం జనసేన పార్టీ యంపిటిసి అభ్యర్థి వడ్డిపిల్లి శ్రీనువాసరావు మండిపడ్డారు. ఈ సమస్యలపై వివరణ ఇచ్చే వరకూ పోరాడుతామని రణస్థలం మండలం యంపిటిసి అభ్యర్థి పోట్నూరు లక్ష్మునాయుడు ఆదివారం రైతు సమస్యలపైన పోరాటం చెయ్యడాని సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. రైతులు అందరూ, నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు హాజరు కావాలని వడ్డిపిల్లి శ్రీనువాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పిడుగు నారాయణ, వడ్డిపిల్లి లక్ష్మమ్మ, పీరికట్ల లక్ష్మునాయుడు, నడుపూరు సూర్యారావు, దోండపాటి చినబాబు, ఇనపకుర్తి రాజులమ్మ, రైతులు పాల్గొన్నారు.

# పవనన్న ప్రభుత్వంలో యువ పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం

- అర్హులైన యువతకు తలా రూ.10లక్షల ఋణాలిస్తాం
- పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే యువతరానికి అందే భరోసా ఇది
- షణ్ముఖ వ్యూహంలో ఓ భాగం
- యువతకు ఇవ్వాల్సిన ఋణాల నిధులను వైసీపీ పక్కదారి పట్టిస్తోంది
- కులాల కార్పొరేషన్ల ఛైర్మెన్లు లెక్కలు రాసే గుమాస్తాలుగా మారిపోయారు
- స్వయం ఉపాధి పొందే మార్గాలన్నీ వైసీపీ ప్రభుత్వంలో మూసుకుపోయాయి
- పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** 37 రోజులుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం స్థానిక సత్యనారాయణపురం, ఎస్వీఆర్ స్కూల్ వీధి ప్రాంతంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలుకరించిన కేతంరెడ్డి వారి సమస్యలను కనుగొని పరిష్కారం దిశగా తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాటలో 37 రోజుల పాటు ఇప్పటికి సుమారు 9000 ఇళ్ళు తిరిగితే ప్రతి ఇంట్లో ఏదొక సమస్య చెప్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా లేకుండా ప్రతిఒక్కరూ సమస్యలతో అల్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యంగా ఆయా ఇళ్ళలో యువత పట్ల, వారి భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. యువతరం ఆసక్తికి అనుగుణంగా వివిధ వ్యాపారాలు, చిన్న స్థాయి పరిశ్రమలు పెట్టుకునేలా సబ్సిడీ ఋణాలిచ్చి ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయట్లేదని ప్రజలు వాపోతున్నారని తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా యువతీయువకులకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం నుండి కొంతమేర సబ్సిడీ ఋణాలు అందేవని, కానీ వైసీపీ ప్రభుత్వంలో కులానికో కార్పొరేషన్ ఉన్నా కూడా ఋణాలిచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. ప్రతి కులానికి ఓ కార్పొరేషన్ పెట్టి అందులో వైసీపీ నాయకులను సభ్యులుగా పెట్టి జీతాలిస్తున్నారు తప్పించి, వాస్తవంలో కుల కార్పొరేషన్ల వల్ల ప్రజలకు కల్గిన లాభం ఏమీ లేదని విమర్శించారు. కులాల కార్పొరేషన్ల ఛైర్మెన్లు ఏ పథకంలో ఎంత డబ్బు తమ కులం వారికి పడుతుందో లెక్కలు వ్రాసి చెప్పే గుమాస్తాలుగా మారారని విమర్శించారు. యువతరం ఆశలను వైసీపీ ప్రభుత్వం అడియాసలు అయ్యేలా చేస్తోందని, ఈ పరిస్థితిలో మార్పును పవనన్న ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ తీసుకొస్తారని తెలిపారు. అర్హులైన, ప్రతిభావంతమైన యువతకు తలా 10 లక్షల రూపాయల ఋణం ఇచ్చి వారి వ్యాపారాలకు, పారిశ్రామిక అవసరాలకు భరోసాగా నిలవాలనేది జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహంలో ఓ భాగం అని కేతంరెడ్డి వివరించారు. పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కాగానే యువతకు స్వయం ఉపాధి కల్పించే అంశాలపై ఇప్పటినుండే తమ పార్టీ అధ్యయనం చేస్తోందని, పవనన్న ప్రభుత్వంలో ఋణాలు అందించి యువ పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర మహిళల జోలికి వస్తే తాట తీస్తాం

### ప్రకాశం జిల్లా జనసేన పార్టీ వీర మహిళల ధ్వజం



**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ వీర మహిళలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ రాయపాటి మాట్లాడుతూ అర్ధ రాత్రి తప్పతాగి అసభ్యంగా నాతో మాట్లాడిన వైస్సార్సీపీ నేత మీద చర్యలు తీసుకోవాలి అని తాలూకా పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. నిజ నిజాలు తెలుసుకోకుండా మేయర్ జనసేన పార్టీ చౌక బారు రాజకీయాలు చేస్తుందని అని అంటాం ఎంత ఎవరు సబబు అని, గౌరవ స్థానంలో ఉండి సాటి మహిళకు జరిగిన అన్యాయం మీద స్పందించాల్సిన మేయర్ అలా మాట్లాడటం ద్వారా మహిళ లోకానికి ఏమి సందేశం ఇస్తున్నారన్నారు. ఈ విషయంలో నాయ్యం జరిగే వరకు పోరాడ తానని అలానే ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా వీర మహిళలు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యులు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, ఉష తన్నీరు, 21వ డివిజన్ అధ్యక్షు రాలు వాసుకి నాయుడు, వీర మహిళ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి టీడీపీ నాయకులు చేరిక



**కొత్తపేట, (జనస్వరం) :** కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజక వర్గంలోని కొత్తపేట మండలం శివారు మోడేకురు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మీసాల వెంకటేశ్వరరావు, రుద్ర సీతారామ స్వామి (దొరబాబు), మైగాపుల నాగేశ్వరరావు ఆ పార్టీని వీడి జనసేన పార్టీలోకి చేరారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వారి ఉన్నతమైన ఆశయాలకు, పిలిస్తే పలికే, నిజాయితీపరుడైన నాయకుడు బండారు శ్రీనివాస్ నాయకత్వానికి జై కొడుతూ, ఆ గ్రామం నుంచి జనసేన పార్టీలోకి చేరారు. అంతే కాకుండా కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లోనూ, ప్రతి రోజు అధిక సంఖ్యలో ఏదో ఒక గ్రామం నుంచి భారీగా చేరికలు జరగడం, జనసేనాని ఆశయాలు ప్రజల్లో బలంగా ఉన్నాయని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అనడానికి ఇది ఒక సూచన గా పలువురు సంతోషం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు మహాదశ బాబులు, మెడేకూరు గ్రామ జనసేన పార్టీ ప్రెసిడె ంట్ కోటిపల్లి పండు, 14వ వార్డు నెంబర్ మైగాపుల నాగరాజు, కేతా ధన రాజు, పైడికొండల వెంకటేష్, చేకూరి శ్రీను, మైగాపుల భూషణం జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ



**కళ్యాణదుర్గం (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో జనసేన కౌలు రైతు భరోసా యాత్ర గోడ పత్రికలు ఆవిష్కరించారు. పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులు 3 వేల మందికి ఒక్కొక్కరి చొప్పున లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడం వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు అండగా నిలిచారని జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. పోస్టర్లను బహిరంగ ప్రదేశాల్లో అతికించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంశీ, జకీర్, పాషా, పవన్, మహేష్, శ్యామ్, చిరంజీవి, రాజకుమార్, అరవిండ్, వీరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతి నాగరాజుపై సీఐకి ఫిర్యాదు



**గుంటూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యకర్త ముసుగులో పార్టీ పదవుల్లో ఉన్న వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్య పదజాలం ఉపయోగిస్తూ పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చితే చూస్తువురుకోమని గుంటూరు జిల్లా జనసేన పార్టీ మీడియా అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ అన్నారు. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన నూతి నాగరాజు అనే వ్యక్తి సామాజిక మాధ్యమంలో "ప్రజానాడి ఆంధ్రప్రదేశ్ " ఐడీ పేరుతో ఫేస్బుక్ లో పీఏసీ చైర్మన్ నాదేండ్ల మనోహర్ని, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుని, జిల్లా కార్యవర్గ సభ్యులను, మండల అధ్యక్షులను ఇష్టమోచ్చినట్లుగా తిడుతూ పోస్టులు పెడుతున్నందున ఇది పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నందున, అతను పార్టీలో ఎప్పుడు కూడా క్రియాశీలకంగా లేనందున అతనికి పార్టీకి ఎటువంటి సంబంధం లేదు. జనసేన పార్టీపై ఆ పార్టీ పదవుల్లో వున్న వ్యక్తులపై తప్పుడు పోస్టులు పెడుతున్నందున చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. సిఐ మధుసూదన రావుని తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగింది. ఇకపై పార్టీలో ఉన్న కార్యకర్తలు కూడా అతని పోస్టులకు స్పందించరాదని ఖచ్చితంగా పార్టీ నిబంధనలకు లోబడే ప్రతి కార్యకర్త పనిచేయాలని, సామాజిక మద్యమాలలో అనుచిత పదాలను వాడకూడదని జిల్లా మీడియా అధికార ప్రతినిధి తవిటి భావనారాయణ కోరారు. ఈ సందర్భంగా పార్టీ చేసిన తీర్మానాన్ని మీడియా సమావేశంలో విడుదల చేసారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, బడిదెల శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి సయ్యద్ జాన్ షరీఫ్, దూదేకుల కాశిం సైదా, మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, మందపాటి దుర్గారావు, బొమ్మా శ్రీను, ఉప్పిడి నరసింహారావు, రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నరసయ్య, సత్తెనపల్లి పార్టీ ఆఫీస్ ఇంఛార్జి మణికంఠ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ సలీమ్, బేతంచర్ల ప్రసాద్, బయ్యవరపు రమేష్, గుర్రంకోటి బ్రదర్స్, వంశీ, మదినా, అంబటిసాయి, ఆవుల రమేష్, వంశీ, కార్యకర్తలు హాజరయ్యారు.

## కౌలు రైతులను ఆదుకునే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ : జనసేన నాయకులు మర్రాపు సురేష్

**విజయనగరం, (జనస్వరం) :** గజపతినగరం నియోజకవర్గంలో పల్లె పల్లెకు జనసేన పార్టీ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు ఎం. వెంకటాపురంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ ఇంటిఇంటికి పర్యటించారు. ప్రతీఇంటికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు సహాయం చేస్తున్న, చేయబోయే కార్యక్రమాల వివిరాలుతో ఉన్న కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మర్రాపు సురేష్ మాట్లాడుతూ అధికారం లేకపోయినా రాష్ట్రంలో కౌలు రైతులను ఆదుకునే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని, యువతకోసం, మహిళలుకోసం, రైతుల కోసమే కాకుండా రాష్ట్రం సంక్షేమం కోసం తన బంగారం లాంటి జీవితాన్ని వదులుకొని, కేవలం ప్రజలకు నిస్వార్థంగా సేవచేయడానికి ముందుకొచ్చిన మహనీయుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఇటువంటి నిస్వార్థ నాయకునికి ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మిడతాన రవికుమార్, సురేష్, జనసేన ఝాన్సీ వీరమహిళ లావణ్య, సంతోష్, పండు, కడమల శ్రీను, హరీష్ నాని, చలం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మార్కాపురం జనసేన నాయకులు డిమాండ్



**మార్కాపురం, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా, మార్కాపురం జనసేన పార్టీ కార్యాలయం నందు నియోజక వర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న జనసేనపార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణపై అర్ధరాత్రి తప్పతాగి ఫోన్లో అనుచితంగా ప్రవర్తించిన ఒంగోలు డివిజన్ స్థాయి వైసీపీ నాయకుడి యొక్క చర్యలు హేయమైవన్నారు. అతడిని సమర్థిస్తున్న సాటి మహిళ మేయర్ గంగాడ సుజాత తీరు అమానుషంగా ఉందని తెలిపారు. మేయర్ ఐన మీరు మీ పార్టీలో ఇటువంటి వ్యక్తులు ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. వెంటనే అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. కానీ అతని చర్యలను సమర్థిస్తున్న తమరు తిరిగి ఎస్పీకి మీరు, మీ అనుచరులు ఫిర్యాదు చేయడం స్త్రీ జాతిని మీరు అవమాన పరిచినట్లుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయపాటి అరుణ షెడ్యూలు కావాలని అంత సరదా గా ఉంటే మేమే మీరు చెప్పిన చోటికి వచ్చి ఇంటర్వ్యూ ఇస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఇటువంటి చర్య లు మరలా పునరావృతమైతే ప్రకా శం జిల్లా జనసేన పార్టీ కార్య కర్తలు, మహిళలు చూస్తూ ఉపేక్షిం చేది లేదని హెచ్చరిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గ్రామ బలోపేతం దిశగా అడుగులు వేద్దాం

**సిక్కోలు (జనస్వరం) :** ఆముదాలవలస నియోకవర్గం అల్లేన గ్రామంలో రాత్రి పూట సమయంలో కూడా జనసైనికులు జోష్ చూపించారు. జనసేనపార్టీ క్రియాశీలక కిట్లు జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వర రావు, అంపిలి విక్రమ్ (సిక్కోలు. ఎంపీటీసీ) ఆధ్వరంలో అల్లెన గ్రామంలో దాదాపుగా 50కిట్లు పంపిణీ చేశారు. చీకటి పడిన జనసేన కార్యకర్తలు గణేష్, ఆనంద్, కాశీ, వెంకీ, మోహన్, కిరణ్ తదితరులు నాయకులతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి కిట్లు పంపిణీ చేశారు.

WWW.JANASWARAM.COM



# పర్చూరు సభ సక్సెస్‌తో తాడేపల్లి ప్యాలస్‌లో వణుకు మొదలైంది

- భయాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ గ్రామ సింహాలు మొరుగుతున్నాయి
- గడప గడపకు ప్రజలు కొట్టే దెబ్బలతో మైండ్ బ్లాక్ అయ్యి మాట్లాడుతున్నారు
- సీఎంకు దమ్ముంటే 10 నియోజకవర్గాల్లో గడప గడపకు తిరగాలి
- ప్రజా వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతుంది
- దోచుకోవడం.. దాచుకోవడమే వైసీపీ అజెండా
- ప్రత్యేక హెూదాపై మెడలు వంచుతామని సాష్టాంగ నమస్కారాలు చేశారు
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** ఉమ్మడి ప్రకాశం జిల్లా పర్చూరులో జరిగిన కౌలు రైతు భరోసా సభకు వచ్చిన ప్రజా స్పందన చూసి తాడేపల్లి ప్యాలస్ వణికిపోయిందని, అందుకే సీఎం జగన్ పెంపుడు గ్రామ సింహాలు మొరగడం మొదలుపెట్టాయని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఎద్దేవా చేశారు. ఈ గ్రామ సింహాలు పవన్ కళ్యాణ్ గురించి ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, తాట తీస్తామని హెచ్చరించారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం రెండో స్థానంలో ఉంట... రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో 90 శాతానికి పైగా రైతాంగం అప్పుల్లో ఊబిలో కూరుకుపోయారని వాపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎంత మందికి రూ. 7 లక్షల నష్టపరిహారం అందించారు? కౌలు రైతులకు ఈ ప్రభుత్వం చేసిన మేలు ఏంటో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ "కష్టాల్లో ఉన్న కౌలు రైతు కుటుంబాల్లో భరోసా నింపి, ఆర్ధికంగా ఎంతోకొంత ఆదుకోవాలనే సదుద్దేశంతో పవన్ కళ్యాణ్ యాత్ర చేస్తుంటే దానిపై వైసీపీ నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు దాదాపు 272 కౌలు రైతు కుటుంబాలకు ఆర్ధికసాయం అందించారు. వాళ్ల పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను కూడా అందిస్తామని హామీ ఇచ్చి రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకుంటే%ా% మీరు మాత్రం అన్నం పెట్టే రైతుకు కులాలు ఆపాదించి రైతు ద్రోహిగా పేరు తెచ్చుకున్నారు. జనసేన పార్టీ ఆర్థిక సాయం చేస్తున్న వాళ్లలో నిజమైన కౌలు రైతులు లేరని మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ఎందుకు నాదెండ్ల మనోహర్ విసిరిన సవాల్‌ను స్వీకరించలేక పారిపోయారు. గడపగడపకు వెళ్తున్న ఎమ్మెల్యే, మంత్రులను ప్రజలు బాదుతుంటే మైండ్ బ్లాక్ అయ్యి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారు.

**ఏనాడైనా జేబు నుంచి ఒక్క పైసా తీసి పేదల కోసం ఖర్చు పెట్టారా?**

రాష్ట్రంలో దాదాపు 14 లక్షల మంది వరకు కౌలు రైతులు ఉంటే కేవలం లక్షన్నర మందికే రైతు భరోసా పథకాన్ని వర్తింపజేశారు. కులాలు, మతాలు అంటగట్టి మిగిలిన పన్నెండున్నర లక్షల మంది కౌలు రైతులను మోసం చేశారు. రైతు భరోసా పథకం కింద రూ. 13,500 ఇస్తామని చెప్పి దానిని రూ. 7500 కు కుదించిన మాట వాస్తవం కాదా? దీనిని రైతు భరోసా పథకం అంటారా? రైతులను మోసం చేయడం అంటారా? మీరే చెప్పాలి. పవన్ కళ్యాణ్ ఎంతో బాధ్యతతో రైతుల పిల్లల చదువుల బాధ్యత తీసుకుంటుంటే వైసీపీ పిచ్చి కుక్కలు ఇష్టారీతిన మాట్లాడుతున్నాయి. మీ జేబుల నుంచి ఏనాడైనా ఒక్క పైసా తీసి పేద ప్రజలకు సాయం చేశారా? సంక్షేమం పేరిట దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి దానిలో పదో, పదిహేను శాతమో పంచి మిగిలింది దోచుకొని హైదరాబాద్, బెంగుళూరు ప్యాలస్‌లో దాచుకున్నారు. దీనిపై ప్రజలు ప్రశ్నిస్తుంటే సమాధానాలు చెప్పలేక పారిపోతున్నారు. ఇలాంటి అవినీతిపరులు, కబ్జాకోరులు, అమ్మాయిల వ్యసనపరులా మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని విమర్శించేది.

**జగన్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్**

అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి ఆరితేరిపోయారు. పాదయాత్ర సమయంలో నోటికొచ్చిన హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని నెరవేర్చమంటే ముఖం చాటేస్తున్నారు. ఈ రాష్ట్రంలో అబద్ధాలు చెప్పడంలో రాటుదేలిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే. అబద్ధాలకు ఆయన బ్రాండ్ అంబాసిడర్. సున్నా వడ్డీ పథకం కింద ఎంతమంది రైతులకు రుణాలు ఇచ్చారు? రైతు రుణమాఫి కింద ఒక్క రైతుకైనా రుణం మాఫీ చేశారా? ఇప్పుడు రైతుల దగ్గర వేలకు వేలు విద్యుత్ ఛార్జీలు గుంజడానికి వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తున్నారు. పంటబీమా గురించి గొప్పగా చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం.. ఎంతమందికి బీమా అందించింది. అకాల వర్షాలు, తుపాన్లు వల్ల దాదాపు 55 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. దాదాపు రూ. 20వేల కోట్లు రైతులు నష్టపోయారు. బీమా కింద ఈ ప్రభుత్వం ఇచ్చింది మాత్రం కేవలం రూ. 1900 కోట్లు. అంటే నష్టంతో పోలిస్తే ఇచ్చిన బీమా సొమ్ము పది శాతం కూడా లేదు. అకాల వర్షాలు, తుపానలతో పంట నష్టం వాటిల్లితే హెలికాప్టర్‌లో తిరిగి ఏరియల్ సర్వే చేయడం తప్ప.. ఏనాడైనా పవన్ కళ్యాణ్‌లా క్షేత్రస్థాయి పర్యటన చేశారా ఈ ముఖ్యమంత్రి. ఏనాడైనా చిన్న మట్టి ఆయన కాలికి అంటిందా? ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు బకాయిలు దాదాపు రూ. 4వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై మంత్రులెవరూ స్పందించరు.

**దమ్ముంటే ఈ సవాల్ స్వీకరించండి ముఖ్యమంత్రి**

కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా వచ్చే నెలలో కడప జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటిస్తారు. కడప జిల్లాలో దాదాపు 132 మంది చనిపోయారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే 13 మంది కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి ఉండి సొంత నియోజకవర్గం రైతులనే ఆదుకోలేకపోయారంటే ఇంకా మిగతా వాళ్ల పరిస్థితి ఏంటో అర్ధం చేసుకోవచ్చు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జనసేన పార్టీ తరఫున సవాల్ విసురుతున్నాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మీకు నచ్చిన 10 నియోజకవర్గాలను ఎంచుకొని గడప గడపకు కార్యక్రమం చేసే దమ్ముందా? అలా చేస్తే అప్పుడు అర్ధమవుతుంది వైసీపీకి ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో.

**ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేశారు**

పవన్ కళ్యాణ్ కి బలమైన దృక్పథం ఉంది కనుకే ఓటమి పాలైనా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. సామాన్యులతో మమేకమై తిరుగుతున్నారు. అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హెూదా తీసుకొస్తామని ఉత్తరకుమార ప్రగల్భాలు పలికి ఇప్పుడు కేసుల భయంలో కేంద్రం ముందు సాష్టాంగ నమస్కారం చేసి 6 కోట్ల మంది ఆంధ్రులు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. మరికొంతమంది వైసీపీ నాయకులు జనసేన పార్టీ అజెండా లేదని మాట్లాడుతున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడం, సామాన్యులకు అండగా ఉండటమే మా పార్టీ అజెండా. అంతే తప్ప లక్షల కోట్లు దోచేసి, నచ్చిన యాంకర్లకు బీ.ఎం.డబ్ల్యూ. కార్లు బహుమతులుగా ఇవ్వడం మా అజెండా కాదు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు దోచేసే రాజకీయ పరిజ్ఞానం పవన్ కళ్యాణ్‌కి లేదు. ఆ పరిజ్ఞానం కేవలం జగన్మోహన్ రెడ్డికే సొంతం.

**సామాన్యుడు పరిగెత్తించిన సంగతి అప్పుడే మరిచిపోతే ఎలా?**

పవన్ కళ్యాణ్ గురించి బెజవాడ బ్రహ్మానందం వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌లను విమర్శించే స్థాయా నీది. గడప గడపకు వెళ్లిన నిన్న ప్రశ్నించాడని నీ సామాజిక వర్గానికి చెందిన వాళ్ల మీదే కేసులు పెట్టావు. నీవా ఆర్యవైశ్యులకు అండగా ఉండేది. అమ్మవారి గుడిలో కాంట్రాక్టుల పేరుతో కోట్లు దోచేశావు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి వెల్లంపల్లి ట్రస్టు పెట్టావు. భోగవల్లి సత్రం భూములు కాజేయడానికి ప్లాన్ చేసింది వాస్తవం కాదా? దర్గా భూములు మీ సేహ్నితుల చెరలో ఉన్న మాట వాస్తవం కాదా? ఇన్ని అవినీతి మరకలు ఉన్న నువ్వా మా నాయకులు గురించి మాట్లాడేది. నీ అవినీతి గురించి సామాన్యుడు ప్రశ్నిస్తే తట్టుకోలేక పారిపోయావు అప్పుడే మరిచిపోతే ఎలా? ఈ సారి వెల్లంపల్లికి వైసీపీ టికెట్ ఇవ్వదు. ఇచ్చినా డిపాజిట్లు కూడా రావని" అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, నల్లబిల్లి కనకారావు, నగర కమిటీ సభ్యులు వేవిన్ నాగరాజు, జనసేన ముఖ్య నాయకుడు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ 48వ డివిజన్ సంయుక్త కార్యదర్శిగా ఎండీ సుభాని



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక 48వ డివిజన్ జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శిగా ఎండీ సుభాని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ విలువలతో కూడిన రాజకీయ పార్టీ రూపుదిద్దినట్లు తెలిపారు. పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకునేలా జనసైనికులు కృషి చేయాలని సూచించారు. అనంతరం సంయుక్త కార్యదర్శి ఎండీ సుభాని మాట్లాడుతూ మాట్లాడుతూ పార్టీ అధినాయకుడు, నాయకులు తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించారని తెలిపారు. వారు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో, విధేయతతో నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## జనసేనలో చేరికలు

**పాయకరావుపేట (జనస్వరం) :** పల్మనపేట పంచాయతీ కొర్లయ్యపేట గ్రామ వార్డ్ మెంబర్ సురాడ నల్లబాబు వైసిపి కార్యకర్తలు నగేష్, జగన్నాథం, శివ, అప్పలరాజుతో పాటు సుమారు 25 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గెడ్డం బుజ్జి మాట్లాడుతూ పార్టీ అధినేత అనుసరిస్తున్న విధానాలు, చేపడుతోన్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై అనేకమంది ఇది జనసేన పార్టీలోకి చేస్తున్నారన్నారు. వారికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని గెడ్డం బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గడ్డం ఆకాష్, జగ్గన్న దొర, పల్లి దుర్గారావు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ 48వ డివిజన్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**- ముఖ్య అతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్**

**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక 48వ డివిజన్‌లో జనసేనపార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ హాజరై రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజలకు ఎల్లావేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ తరుణంలోనే 48వ డివిజన్‌లో కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆదేశించారు.



అనంతరం డివిజన్ అధ్యక్షుడు కొరగంజి వెంకటరమణ మాట్లాడుతూ ఈ మూడేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టేసిందని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని అవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడు మారుపిళ్ళ సింహచలం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత నిత్యావసర ధరలు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. సంయుక్త కార్యదర్శి సుభాని మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలన్నారు. నగర కార్యదర్శి వేమిన నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు పవన్ కల్యాణ్‌తోనే మేలు జరుగుతుందని, జనసేనను నమ్మి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ధార్మిక సేవ సభ్యులు తమ్మిన రఘు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిశెట్టి ఉమామహేశ్వరరావు, దిండి నాని, దాసిన జగదీష్, పవన్ కల్యాణ్, పి.దుర్గారావు, ఎస్.శ్రీను, పైల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల ఆధ్వర్యంలో నీటి ట్యాంక్ ఏర్పాటు

**గుంటూరు (జనస్వరం) :** క్రోసూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కడియం శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో నీరు సరఫరా చేశారు. ఈ నీటి సమస్యను ఏ ప్రభుత్వం పట్టించుకోకపోయినా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికులు జనసేన కార్యకర్తలు అందరూ కలిసి ఈ యొక్క మంచినీటి సరఫరాను ఏర్పాటు చేశారు. అలాగే మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చాలా చేస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ ముందు ఉంటుందని వివరించారు. గుంటూరు జిల్లా కమిటీ జనసేన పార్టీ



కార్యదర్శి యర్రంశెట్టి రామకృష్ణ, గుంటూరు జిల్లా లీగల్ కమిటీ సంయుక్త కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు, గుంటూరు జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు శేఖమూరి శ్రీనివాసరావు, క్రోసూరు మండల నాయకులు జిజురి శివ లేళ్ళ నాగేశ్వరావు, గోళ్లమూడి అబ్బయ్య, నవీన్, జనసైనికులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

## పేడాడ రామ్మోహన్ డిమాండ్




**ఆముదాలవలస (జనస్వరం) :** ఇటీవల ఈనెల 19 వ తేదీన శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం కిడిసింగిలో ఎలుగుబంటి దాడి చేయగా ఒక వృద్ధుడు మరణించాడు. తరువాత 20వ తేదీన వజ్రపుకొత్తూరు గ్రామంలో తోటలలో పశువుల శాల నిర్మించడం కొరకు వెళుతుంటే యువకులపై ఎలుగుబంటి గుర్తు పట్టలేనంతగా ముఖాలపై తీవ్ర దాడి చేసింది. ఎలుగును ఆపడానికి వెళ్లిన వారిపై కూడా దాడి చేసి బీభత్సం సృష్టించింది. క్షతగాత్రులను పలాస హాస్పిటల్ తరలించి, మెరుగైన వైద్యానికి శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్‌కి తరలించారు. ఆముదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, పలాస నియోజకవర్గ జనసేన నాయకులు సంతోష్ పండా, కోన క్రిష్ణారావు, కిల్లి బాలక్రిష్ణ, కేదార్ నాథ్ గార్లు మురళి, రాజశేఖర్ భాస్కర్, కోటి మరియు తదితరులు బాదితులని పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ 19న ఎలుగు దాడిలో మృతి చెందగానే స్థానిక మంత్రి, రెవెన్యూ మరియు ఫారెస్ట్, విపత్తుల శాఖ సకాలంలో స్పందించుంటే రెండోరోజు ఎలుగు దాడి చేసేది కాదు. చనిపోయిన వ్యక్తికి 5లక్షలు ఎక్సగ్రేషియా ప్రకటించింది. మృతుని కుటుంబానికి 20 లక్షలు, దాడికి గురయ్యే వారికి ఉచిత వైద్యంతో పాటు, వారు కోలుకుని పనిచేసుకునేవారకు వారికి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి గురయిన పోతనపల్లి, తారకేశ్వరరావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా వైద్య ఖర్చులు మేమే భరిస్తున్నాం అని వాపోయారు. ఒక రోజు ముందు రెవెన్యూ, ఫారెస్ట్, రెస్క్యూ టీంలు స్పందించుంటే మాకీ అవస్థ తప్పేదని బాధపడ్డారన్నారు.

## కౌలు రైతులను ఆదుకోవడమే జనసేన లక్ష్యం : రేఖ గౌడ్



**ఎమ్మిగనూర్ (జనస్వరం) :** పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా పార్లపల్లి, పెసలదిన్నె, ఏనుగు బాల, దైవందిన్నె గ్రామ ప్రజలతో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రేఖ గౌడ్ సమావేశం నిర్వహించి పవన్ కళ్యాణ్ చేస్తున్న రైతు భరోసా యాత్ర సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేఖ గౌడ్ మాట్లాడుతూ అధికారానికి సంబంధం లేకుండా కౌలు రైతులను ఆదుకున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు. అధికార ప్రతిపక్షాలు కేవలం మాటలకి విమర్శలకే పరిమితమయ్యారని 151 సీట్ల భారీ మెజారిటీతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని, విమర్శించారు. ఇప్పటికైనా అధికారపక్షం మేలుకోవాలని అఖిలపక్షం ఏర్పాటు చేసి రైతు సమస్యలపై ప్రతిపక్ష పార్టీల సూచనలు తీసుకుని సమస్యల పరిష్కారం దిశగా అడుగు వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనసేన పార్టీ తరఫున నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, ప్రధాన కార్యదర్శి బజారి, రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, షబ్బీర్ రాజు ఎల్లప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీటీడీ అటవీ కార్మికులకు అండగా తిరుపతిలో అఖిలపక్షం ఏర్పాటు

**తిరుపతి, (జనస్వరం) :** టీటీడీ అటవీ కార్మికులకు అండగా తిరుపతిలో అఖిలపక్షం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యులు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, జిల్లా ఉపధ్యక్షులు బత్తిన మధు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కీర్తన, తిరుపతి నాయకులు శెట్టిపల్లి చరణ్, హరీష్, ప్రసన తదితరులు జనసైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ టీటీడీ అటవీ కార్మికులు 586 రోజులుగా నిరాహారదిక్ష చేస్తూ కడుపు కాల్చుకుంటు నిరసన తెలియచేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం న్యాయమా! ఎన్నికల ముందు స్వయంగా సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలలో రెగ్యులైజ్ చేస్తాననీ మాట ఇచ్చి మూడు ఏళ్లు పూర్తి అయిన ఇచ్చిన హామీలను పట్టించుకోని జగన్ మోహన్ రెడ్డి వైఖరిని ఖండిస్తూ" పేదొడికి కూడా మగబిడ్డ " అన్నట్లుగా ఫారెస్ట్ వారికి కూడా టైంస్కెలా? పర్మినెంటా?



అన్నట్టుగా జగన్ వైఖరి ఉందని, అటవీ కార్మికులకూ ఒక బతుకు ఉందని వారికి కుటుంబం వుందని ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్రోల్, డీజిల్ ధరలు, కరెంట్, ఆర్టీసీ, బియ్యం, పప్పు, ఉప్పు, కూరగాయలు ధరలు పెరిపోయాయి. కానీ అటవీ కార్మికుల జీతాలు మాత్రం గొర్రె తోక బెత్తెడు అన్నట్టుగా వుంది. వీరికి ఆదాయం పెరగకుండా పెరిగిన ధరలతో ఎలా జీవించాలో ఎద్దేవా చేసారు. కర్షక, కార్మి కులకు జనసేన ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.

## జనసైనికుడి కుటుంబానికి అండ

**దర్శి, (జనస్వరం) :** దేకనకొండ గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు నిరంతరం కృషి చేసిన జనసైనికుడు ఇటీవల బలవన్మరణం చెందిన కీర్తిశేషులు బెల్లం సురేష్ కుటుంబానికి జనసేన పార్టీ తరపున రూ.40వేల ఆర్థిక సాయాన్ని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు అందించారు. దర్శి నియోజకవర్గంలోని జనసైనికులు



అండగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ జనసేన పార్టీని మరింత ముందుకు తీసుకెళుతున్న వరికూటి నాగరాజు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాలతో కూడా ఇటీవల మరణించిన బెల్లం సురేష్ కుటుంబానికి అండగా ఉండాలని వారి కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సాయాన్ని కీర్తి శేషులు బెల్లం సురేష్ సతీమణి వాణికి అందించి వారి ఇద్దరి కుమారులకు నోట్ బుక్స్, స్టేషనరీ, బ్యాగ్స్‌ను గ్రామ జనసైనికులు సమక్షంలో వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ జనసేన నాయకులు షేక్. ఇర్షాద్, వరికూటి అనిల్, నీలిశెట్టి ప్రభు, మారెడ్డి పవన్, అరవింద్, పుప్పాల నరేంద్ర, పసుపులేటి సాయి, బెల్లం రవి, మర్రి వంశీ, వేమా ప్రసాద్, వేమా సుబ్బారావు, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## లక్షమందికి పైగా అమ్మ ఒడి లబ్ధిదారులను అనర్హులుగా తేల్చిన జగన్ రెడ్డి

### యం.ధనుంజయ

**పామిడి (జనస్వరం) :** అమ్మ ఒడి పథకాన్ని కొనసాగించడం చేతకాక, నిధులు లేక అప్పులు దొరకక అమ్మ ఒడి పథకానికి మంగళం పాడేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం నిబంధనల పేరుతో అర్హులైన వారిని కూడా అనర్హులుగా ప్రకటిస్తున్నారని పామిడి మండల అధ్యక్షుడు యం.ధనుంజయ పత్రికాముఖంగా ఆరోపించారు.



విద్యుత్తు వాడకం నెలకు 300 యూనిట్లు దాటితే అమ్మఒడి పథకం అందదని అన్నారు. నవంబరు 8 నుంచి ఏప్రిల్ 30 వరకు విద్యార్థి హాజరు 75శాతం లేకపోయినా అమ్మఒడి ప్రయోజనం పొందలేరు. బియ్యం కార్డు కొత్తది ఉండాలి. బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకు చేసుకోవడం, బ్యాంకు ఖాతాలు పని చేస్తున్నాయో లేవో విద్యార్థుల తల్లిదండ్రులు తనిఖీ చేసుకోవాలి అంటూ తల్లిడదండ్రులను ముప్పతిప్పలు పెట్టారన్నారు. ఈ పథకానికి సంబంధించిన అర్హతలను ఇటీవల పాఠశాల విద్యాశాఖ జారీ చేసిందని ఈ నిబంధనల ప్రకారం ఏపీ వ్యాప్తం గా లక్షమందికి పైగా విద్యార్థులు అమ్మఒడి పథకానికి అనర్హులయ్యారన్నారు. జగన్ రెడ్డి చేతగాని పరిపాలన వల్ల ప్రజలు వంచనకు గురవుతున్నారని ఇలాంటి చెత్త పరిపాలనకు ప్రజలు కూడా మంగళం పాడే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు.

## గ్రామాల్లోకి జనసేనపార్టీ - మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం (జనస్వరం) :** ఉమ్మడి తూ.గో.జిల్లా పిఠాపురం నియోజవర్గం యూ.కొత్తపల్లి మండలం కొండవరం గ్రామంలో కార్యకర్తల కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన మహత్కార్యం క్రియాశీలక సభ్యత ఐదు లక్షల రూపాయల ప్రమాద భీమా, సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. మాకినీడి శేషుకుమారి చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ భారతదేశంలో ఎక్కడ ఏ పార్టీ కూడా తలపెట్టని కార్యక్రమం మా అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల కోసం ఐదు లక్షల రూపాయలు భీమా పథకాన్ని తలపెట్టడం జనసైనికులు అదృష్టమన్నారు. అలాగే కౌలు రైతుల కుటుంబాన్ని ఆదుకుని ఆ కుటుంబాలకు భరోసాని కల్పించి రాష్ట్ర వ్యాప్తంగా కష్టం ఉన్నచోట ఎప్పుడూ కూడా అందరిని ఆదుకుంటూ తన వంతు సహా యం చేసి అండగా నిలిచిన మహోన్నత మైన మనిషి మా అధినేత అని కొని యాడారు. అలాగే పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తలు కష్టపడి కృషిచేయాలని సభ్యత్వం ఉన్నవారు ప్రతి ఒక్కరు మీ ఇంటివారిని మీ పరిశ్రాల ప్రాంతంవారిని గ్రామంలో అందర్నీ జనసేన అధ్యక్షులు ప్రవేశపెట్టిన మనో గతం పుస్తకాన్ని చదివి సారంశాన్ని వారికి వివరించి పార్టీకి గ్రామంలోబలమైన పునాది వేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవరత్నాల్లో ప్రతిష్టాత్మక అమ్మఒడి పథకం వికటించింది వాసగిరి మణికంఠ



**గుంతకల్ (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ప్రభుత్వం కుంటిసాకులు వెతుకుతూ అమ్మ ఒడి పథకం లక్ష మందికి పైగా లబ్ధిదారులను అనర్హులుగా తేల్చిందన్నారు. ఈ పథకం కింద 100 శాతం లబ్ధిదారుల ఖాతాల్లో కూడా 2 వేలు కోత పెడుతూ రూ. 13వేలు మాత్రమే ప్రభుత్వం జమచేయనుందని అన్నారు. విద్యుత్తు వాడ కం నెలకు 300యూనిట్లు దాటితే అమ్మఒడి పథకం అందదని, బియ్యం కార్డు కొత్తదిగా ఉండాలని, బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకు చేసుకోవడం, బ్యాంకు ఖాతాలు పని చేస్తున్నాయో లేవో విద్యార్థుల తల్లిదండ్రులు తనిఖీ చేసుకోవాలని నిబంధనలు పెట్టి తల్లిదండ్రులని ఇబ్బంది పెట్టారన్నారు. ఇలాంటి అర్థం పర్థం లేని నిబంధనల కారణంగా వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా విద్యార్థులు అమ్మఒడి పథకానికి అనర్హులయ్యారని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క ఛాన్స్, ఒక్క ఛాన్స్ అన్న ముఖ్యమంత్రి మాకు బుద్ధి వచ్చేలా చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో ఈ నయవంచక ప్రభుత్వానికి తగిన శాస్తి చేస్తామని నిరుపేద ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రజలచూపు జనసేన వైపు : మర్రాపు సురేష్

**విజయనగరం (జనస్వరం) :** పల్లె పల్లెకు జనసేన పార్టీ కార్యక్రమంలో భాగంగా మూడోరోజు గజపతి నగరం మండలం, ఎం. వెంకటాపురంలోను, సాయంత్రం పాత శ్రీరంగ రాజపురంలోను గజపతినగరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ ఇంటిఇంటికి జనసేన సిద్ధాంతాలతో కూడియున్న కరపత్రాలను పంచుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వెళ్లారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా ప్రజల ఆదరణ బాగుందని, ప్రతీఒక్కరూ జనసేన పార్టీకి మద్దతుగా నిలుస్తామనటం ఎంతో ఆనందదాయకమని, శుభసూచకమని ఖచ్చితంగా ప్రజలచూపు జనసేన వైపు ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మిడతాన రవికుమార్, జనసేన ఝాన్సీ వీరామహిళ సబ్బి లావణ్య, సబ్బి సురేష్ రెడ్డి, పండు, కడమల శ్రీను, హరీష్ నాని, చలం, రవీంద్ర, మజ్జి ఆదినారాయణ, లోపింటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# పెనుగంచిప్రోలు గ్రామంలో జనసేనపార్టీ జెండాను ఆవిష్కరించిన కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో పెనుగంచిప్రోలు జనసేనపార్టీ అధ్య క్షులు తునికాపాటి శివ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా దిమ్మెను ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు, మహిళలకు భవన కార్మికులకు, కార్మికులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ వైసీపీ పాలన అరాచకాలు ప్రతి ఒక్కరు బాధపడుతున్నారు. ఒక వైపు ఇసుకమట్టి మాఫియా, ఇంకో వైపు ఆడపిల్లలకు రక్షణ లేదు నియంత పాలన చేస్తుంది ప్రజలు ఏమైయి పోతే మాకు ఏంటి అని ప్రభుత్వం వ్యవరిస్తుందని ఘాటుగా విమర్శలు చేసారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ అమ్మ ఒడి ఎగ్గిగొట్టాలని రాష్ట్రంలో విద్యార్థులు జీవితాలతో ఈ ప్రభుత్వం అడుకొంటుందని,



మొన్న టెన్త్, ఇంటర్ విద్యార్థులు పలితాలు చూస్తే తెలుస్తుంది ఎంతమంది పెయిల్ అయ్యారో ప్రజలు అందరికి తెలుసు ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం పెయిల్ అయ్యారు. పెయిల్ అయిన విద్యార్థులకు అమ్మ ఒడి ఇవ్వక్కర లేదని ఇది వైసీపీ పక్క ప్లాన్ మీద వెళ్లారు. వేలా కోట్లు మిగులుతుంది అని, అలాగే జనసేనపార్టీ అధికారంలోకి వస్తే మహిళకు గ్యాస్ సిలెండర్లు, రేషన్ బదులు మీ బ్యాంక్ ఖాతాలోకి 2500 నుండి 3500 రూపాయిలు వేస్తాం, మహిళకు రక్షణ కల్పిస్తాం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం, రైతులకు గిట్టుబాటు ధరలు ఇస్తాం, 60 సంవత్సరములు దాటినా రైతులకు 5వేలు పింఛన్ జనసేనపార్టీ ఇస్తుంది అని శ్రీకాంత్ తెలిపారు. పెన్నా-కృష్ణ కో-ఆర్డినేటర్ రావి సౌజన్య మాట్లాడుతూ 30 కోట్లు పెట్టి 3 వేల మంది కౌలు రైతులకు జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సొంత డబ్బులతో ఇస్తున్నారు. ఇంతవరకు ఏ రాజకీయా నాయకులు ఇవ్వలేదు. రైతులు కష్టాలు పవన్ కళ్యాణ్ కి తెలుసు కాబట్టి రైతులు బాగుండాలని ఈ నిర్ణయం తీసుకొని చనిపోయిన కౌలు రైతుకు లక్ష రూపాయలు ఇస్తున్నారు. కరెంటు రేట్లు పెంచేశారు. నిత్యావసర వస్తువులు పెంచేశారు. ఇసుక రేట్లు పెంచారు ఇలా పెంచుకుంటూ పోతే సామాన్యులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడిసా మురళి, కార్యదర్శి చింతల లక్ష్మి, సంయుక్త కార్యదర్శి ఇమని కిషోర్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, మండల కమిటీలు తునికాపాటి శివ, గోపినాద్, నరసింహారావు, మండల కమిటీ సభ్యలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రణ నినాదాన్ని చాటిన వారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### పాలకుర్తి జనసేన నాయకులు



**పాలకుర్తి (జనస్వరం) :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నాయకులు మేడిద ప్రశాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మేడిద ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ పోరాట ఘటనలో జై జయశంకర్, జై తెలంగాణ నిరంతర వినపడే నినాదాలు. అతని పేరే ఒక నినాదం, తెలంగాణ రూపకర్త తనే. అతని లేని లోటు తెలంగాణలో పూడ్చలేనిది. తెలంగాణ అనే మట్టిని ముద్దలు ముద్దలుగా చేసి ఆశయానికి ప్రాణం పోసి కాలువలుగా పాయలైన వివిధ బావ సరూపత్వా గల సంస్థలు “తెలంగాణ రణ నినాదం” అనే మైదానంలోకి మళ్ళించి జన సముద్రం చేసినవారు ఆచార్య జయశంకర్... నమ్మిన సిద్ధాంతాల కోసం తను నడిచే తవ్వలో ఆటుపోట్లు ఎదురైనా, ఒంటరైనా సర్వజనుల సంక్షేమాన్ని మరువని ఒక మార్గం నిర్దేశకుడు ఆచార్య జయశంకర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల సైదులు, పూజారి సాయి, ఎన్.రవి, మాదరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### మైనారిటీలపై వైసీపీ కక్ష సాధింపు

# దుల్హన్ పథకం రద్దు నిదర్శనం



**గుంతకల్ (జనస్వరం) :** ముస్లిం మైనారిటీల పట్ల వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం అమలులో ఉన్న పథకాలు సైతం రద్దు చేయడం వైసీపీ ప్రభుత్వానికి ముస్లింల పట్ల చిత్తశుద్ధి నిరూపిస్తోందని జనసేన నాయకులు ఫిరోజ్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం యువతులకు అందజేసిన పథకాన్ని రద్దు చేయడం అంటే ముస్లిం సమాజంలో నిర్లక్ష్యం చేసినట్టవుతుందన్నారు. సాక్షాత్తు హైకోర్టులో పథకాన్ని రద్దు చేశామని పేర్కొనటం ఈయనకు ముస్లింల పట్ల ఉన్న ప్రేమ చిత్తశుద్ధి ఎంత ఉందో తెలుస్తోందన్నారు. ముస్లింల పట్ల చిత్తశుద్ధి కలిగిన నాయకులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని అందరూ ఆదరించి ఆశీర్వదించ ఆశీర్వదిస్తే సంక్షేమ అభివృద్ధి పథకాలు ముస్లింలకు అందుతాయని జనసేన పార్టీ గుంతకల్లు మైనార్టీ నాయకులు ఫిరోజ్ ఖాన్ పేర్కొన్నారు.

# నడుకూరు గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**పాలకొండ (జనస్వరం) :** వీరఘట్టం మండలం నడుకూరు గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం వాలంటీర్లతో జనసేన నాయకులు మత్సపుండరీకం నరిసిపురం గ్రామ జనసైనికులతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేఎస్పీ అనగా (జే) జనం కోసం (ఎస్) స్థాపించిన (పీ) పార్టీ అని అన్నారు. పవన్ రావాలి పాలన మారాలి నిన్నటి మాట.. పవన్ వస్తాడు - పాలన మారుస్తాడు నేటి మాట అని అన్నారు. ఈ రాజకీయ వ్యవస్థను సమూలంగా మారుస్తాడు. మన ధ్యేయం జనసేన పార్టీ విజయం - మన లక్ష్యం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని చేయడం అని జనసైనికులకు సూచించారు. మీరు మీ మీ గ్రామంలో రైతుల వద్దకు వెళ్లి ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులు అందాయ లేదా? గ్రామంలోని కౌలురైతులకు అండగా ఉండాలని కోరారు. నరిసిపురం జనసైనికుడు చింత గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను కలసి జనసేన



పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు మూడు వేల మంది కుటుంబాలకు లక్ష రూపాయలు చెప్పున ముప్పై కోట్ల రూపాయలు స్వచ్ఛందగా పంచుతున్నారు. పవన్ కళ్యాణ్ సేవలను ప్రజలకు తెలిసేవిధంగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.పి. నాయుడు, వాన మహేష్, వావిలిపల్లి నాగభూషన్, బొత్స.శ్రీనివాసరావు, దత్తి గోపాలకృష్ణ, దండేల సతీష్, అన్ను రామకృష్ణ, కలిపిల్లి సింహచలం పాల్గొన్నారు.

# జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శ



**తెలంగాణ, (జనస్వరం) :** దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న సత్తుపల్లి పట్టణానికి చెందిన జనసేన సానుభూతిపరులు పిట్టల శ్రీనివాస్‌ని తెలంగాణ జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మిరియాల పరామర్శించారు. జనసేన పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శెట్టి సాయికుమార్, ఆళ్ల నరేష్, మిరియాల శివాజీ, కేశవ రెడ్డి, రమేష్ రెడ్డి, జబీర్ సయ్యద్, యద్దనపూడి రాము పాల్గొన్నారు.

# ముస్లింలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం



### కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్

**కదిరి (జనస్వరం) :** పేద ముస్లిం కుటుంబానికి వివాహ సమయంలో పెళ్లికూతురుకు పెళ్ళి ఖర్చులకు గాను దుల్హన్ పథకం ద్వారా గత ప్రభుత్వం 50 వేల రూపాయలు వారి అకౌంట్‌లో జమ చేసేది. మన ముఖ్యమంత్రి వారి ఎన్నికల ప్రచార సమయంలో ఆ అమౌంట్ రెండింతలుగా ఇస్తానని హామీ ఇచ్చి, తను అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ హామీని మరచిపోయి, ఆ పతకాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నామని హైకోర్టుకు తెలపడం ఎంత వరకు సమంజసమని, మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి ఇలా చేయడం మాట తప్పడం కాదా అని జనసేన పార్టీ కదిరి ఇన్చార్జి భైరవ ప్రసాద్ తెలిపారు. అలాగే ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా గాని తన ఎన్నికల హామీలో ఇచ్చిన ముస్లిం బ్యాంకు ఏర్పాటు గాని, ఇంతవరకు అమలు చేయలేదని ఇది ముస్లింకు ద్రోహం చేయడం కాదా అని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి ముస్లింను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు గాని, వారికిచ్చిన హామీలను అమలు చేయలేదని,మీరు తప్పకుండా దులహన్ పథకాన్ని పునరుద్ధరించాలని, అలాగే వారికిచ్చిన ఎన్నికల హామీలు అమలు పరచాలని కదిరి జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు పాల్గొన్నారు.

# జనసైనికుల్లో జోష్ నింపుతున్న జనసేన నాయకులు పాశం నాగబాబు

**కృష్ణా (జనస్వరం) :** నూజివీడు నియోజకవర్గ ముసునూరు మండలంలో రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం, చెక్కపల్లి గ్రామాల్లో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు సభ్యత్వం కిట్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, మండల కార్యవర్గ సభ్యులు వేట త్రినాథ్, జుంజునూరి ఏడుకొండలు, తోట వాసు, చేకూరి అనిల్, ప్రసాద్, స్వామి, బొందల రాము, పవన్, ఉప్పే వంశీ పాల్గొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు కోసం అధినేత పవన్ కళ్యాణ్ ఇలాంటి గొప్ప స్కీం ప్రవేశపెట్టడం అందులో మమ్మల్ని భాగస్వామ్యం చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జనసేన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసే వరకూ పోరాడదామన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం వలన వేలాది చేపలు మృతి చెందడంతో మంచి నీటి చెరువు కలుషితం

### జనసేన నాయకురాలు మాకినీడి శేషుకుమారి

**పిఠాపురం, (జనస్వరం) :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం పట్టణ ప్రజలకు మంచి నీరు అందించే చిత్రాడ పరిధిలోగల రిజర్వర్ చెరువులో వేలా ది చేపలు చనిపోవడంతో మంచి నీరు కలుషితమయందని ఇది అధికారులు నిర్లక్ష్యం వలనే జరిగిందని జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ చార్జ్ మాకినీడి శేషుకుమారి స్థానిక జనసేన పార్టీ ఆఫీసులో మీడియాలో ఆరోపిం చారు. చేపలు చనిపోయి ఐదురోజులు గడచిన తరువాత ఎవరికి తెయకుండా రహస్యంగా కుళ్ళిన చేపలను ట్రాక్టర్ లతో బయట పారవేయడం జరిగిందని, ఐదురోజు కుళ్ళిన



చేపలవలన మంచినీరు ఎంత కలుషితం అయివుంటుందో పట్టింపు లేకుండా శుద్ధి చేయకుండా అదే నీటిని ప్రజలకు అందించడం దారుణమని అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు టైమ్‌లో ఇలాంటివీ జరగకుండా చూడవలసిన అధికారులు నిర్లక్ష్యం తగదని క్లోరిన్ లాంటివి వాడకుండా ఆ సోమ్మును దుర్వినియోగం చేస్తున్నారని 33 కోట్ల రిజర్వుడ్ నిర్మాణం ప్రజలకు ఉపయోగకరంగా లేదని పుష్కలమైన గోదారి నీరు బదులు బోరు వాటర్ అంది స్తున్నారని వాటర్ పైపులైను కూడా పూర్తి ఛేయకుండా కప్పి వేయడం వలన గోదారినీరు అందించడంలేదని ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా చూడాలని శేషుకుమారి అన్నారు.

# మైనార్టీల ద్రోహి వైఎస్ జగన్

**- దుల్హన్ పథకాన్ని రద్దు సరికాదు**
**- బీసీలు వెన్నుముక అని అధికారం రాగానే వెన్నుముక విరిచిన జగన్**




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధికార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ నజీబ్ మాట్లాడుతూ జగన్ పాద యాత్ర చేసేటప్పుడు తలను నిమిరి, ముద్దులు పెట్టి నటులుని మించి నటన జగన్ చేశారని, ప్రభుత్వం దగ్గర నిధులు లేవని ముస్లింలకు ఇచ్చిన దుల్హన్ పథకం హామీ నిలిపివేస్తామని కోర్టుకు సమాధానం ఇచ్చిన వైసీపీ ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు దుల్హన్ పథకం అమలు చేసిందో సమాధానం చెప్పాలని, ఇది మైనార్టీ ముస్లింలకు మోసం చేయడమేనని, ముస్లిం యువత స్థిరపడేందుకు స్వయం ఉపాధి 5లక్షలు ఇస్తాము అని చెప్పి మాట తప్పిన మాట వాస్తవం కాదా అని, దూదేకుల ఫెడరేషన్ కోసం గత ప్రభుత్వం రూ. 40కోట్లు ఖర్చు చేస్తే దాని ఊసే లేక గాలి కొదిలేసిన గాలి పార్టీ అని, ఇంకా తనకు 175కి 175 సీట్లు రావాలని తన అభ్యర్థులకు టార్గెట్ పెట్టారు కానీ, ప్రజలు 175కి 175 ఓడిద్దాం అని టార్గెట్ పెట్టుకున్నారన్నారు.

అనంతరం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మోబి నా మాట్లాడుతూ మైనారిటీ మహిళలకు గత ప్రభుత్వంలో దుల్హన్ పథకం కింద రూ.50,000లు ఇచ్చేవారని, పాదయాత్రలో వైఎస్ జగన్ దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తానని మాట ఇచ్చి ఆ పథకాన్ని రద్దు చేసి మైనార్టీల ద్రోహి అని, హజ్ యాత్రకి ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి ఒక్కరికైనా ఇచ్చిన దాఖలాలు లేవని, ముత్యవల్లికి 5,000 చొప్పున ఇచ్చి ఇల్లు కట్టి ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి దాన్ని తుంగలో తొక్కారని, ముస్లిం మైనారిటీలు ఎవరైనా చనిపోతే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, కాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీలు జగన్ కి తగిన గుణపాఠం చెప్తారని, కుల, మతాలకు అతీతంగా ముస్లిం మైనారిటీలకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అండగా ఉన్నారని, ముస్లిం మైనారిటీ పిల్లలను దత్తత తీసుకొని ఆదరిస్తున్నారని, రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ లు పెద్ద ఎత్తున జనసేనకు మద్దతుగా నిలుస్తారని తెలిపారు. జనసేన పార్టీ యువ నాయకులు ఎం.హనుమాన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా బీసీలకు మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, బీసీ అక్కాచెల్లెళ్లకు పెళ్లి కానుక కింద 50 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇవ్వలేదని, ఎన్నికల ప్రచారంలో యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నమ్మబలికి ఓట్లు వేయించుకొని ఒక్కటంటే ఒక్క ఉద్యోగం కూడా యువతకు ఇవ్వలేదని, యువతకు తీరని అన్యాయం జగన్ చేశారని, రాబోయే రోజుల్లో యువత తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జనసేనపార్టీ యువ నాయకులు మారుపిళ్ళా చిన్నారావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో బీసీలు వెన్నుముక అని చెప్పిన జగన్ అధికారంలోకి రాగానే బీసీల వెన్నుముక విరిచారని, జగన్ బీసీ బస్సు యాత్ర చేయడానికి అర్హులు కాదని, 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకునే జగన్ ఒక్కరికి కూడా పది రూపాయలు ఇవ్వలేదని, బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించిన ఘనత జగన్ దేనని, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని, బీసీలకు స్వయం ఉపాధితో సొంత కాళ్లపై నిలబెట్టే బీసీ సబ్ ప్లాన్ తుంగలో తొక్కారని, జనసేన పార్టీ బీసీలకు అండగా నిలబడిందని, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన మహేష్ తోనే బీసీల విజయడంకా మోగిస్తామని తెలియజేశారు.

## అరీఫా పెళ్లి కొరకు జనసేన నాయకుల ఆర్థిక సాయం



**చంద్రగిరి (జనస్వరం) :** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, దామలచెరువు గ్రామం నందు నివాసం ఉండే రఫీ, గౌసియా ల కుమార్తె అరీఫా పెళ్లి కొరకు జనసేన పార్టీ తరపున చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం. నాసీర్, జనసేన నాయకులు దినేష్,సొహైల్, మస్తాన్, చాంద్ బాషా సహాయ సహకారాలతో 12000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పేద ముస్లిం మహిళ చెల్లమ్మల వివాహానికి వైయస్సార్ పెళ్లి కానుక 1,00,000 రూపాయలు ఇస్తాం అని చెప్పిన జగన్ రెడ్డి గారి ప్రభుత్వం గత మూడేళ్లుగా ఒక్కరంటే ఒక్కరికైనా ఇచ్చారా, మాట తప్పం,మడమ తిప్పం అంటే ఇదేనా ? అని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో పాకాల మండల అధ్యక్షులు గురునాథ్ తలారి, వాసు రాయల్, నౌమాన్, షాజహాన్, రహంతుళ్ళ పాల్గొన్నారు.

## పర్చూరులో సభలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



**ఒంగోలు (జనస్వరం) :** ఉమ్మడి ప్రకాశం జిల్లా, పర్చూరులో జరిగిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటనలో ప్రమాదానికి గురైన బాధితుడు బాలు ను పర్చూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆలా అనిల్ కుమార్ పరామర్శించారు. ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలు సాయం అందించారు. అనంతరం హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి వెంటనే ఆపరేషన్‌కు సమాయత్తం చేయమని కోరగా, వైద్యులు శనివారం చేస్తున్నట్లు చెప్పారు. అయితే శనివారం జరిగే ఆపరేషన్ ఖర్చు లకు కూడా తాను పూర్తి బాధ్యత వహిస్తానని, బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అలాగే బాధితుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలి

**పాలకొండ, (జనస్వరం) :** మన్యం పార్వతీపురం జిల్లా పాలకొండ నియోజకవర్గంలో వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పలు ప్రాంతాల్లో ముఖ్యంగా ట్రైబల్ ఏరియాలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా డెంగ్యూ, మలేరియా, వ్యాధులు ప్రబలకుండా ప్రాంతాల్లో పాలకొండ నగరంలో పూడిక తీత, క్లోరినేషన్ వీధుల్లో దోమల నివారణ మందులు స్ప్రేయింగ్ చేయాలని జిల్లా మలేరియా అధికారి ఏఎం పాలకొండ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ఇప్పటికే చాలామంది దోమల వలన తీవ్రమైన మలేరియా జ్వరాలు బారిన పడుతున్నారు. దానికి కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడం వలన చాలామంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
అలాగే ప్రాణనష్టం కూడా జరుగుతుంది. అధికారులు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున కోరారు. దీనికి సానుకూలంగా ఏఎం స్పందించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నాయకులు చందక అనిల్, వీర మహిళా విభాగం నాయకురాలు లక్ష్మి రాజ్, జనసేన నాయకులు రవి, జనసైనికులు పాల్గొన్నారు.

## కరిమజ్జి మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట



**శ్రీకాకుళం (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం చిన్నపిసిని గ్రామంలో జనసేన పార్టీ నాయకులు కరి మజ్జి మల్లేశ్వర రావు ఉపాధి కూలీలను, రైతాంగాన్ని, కార్మికులను, విద్యార్థులను, మహిళలను అన్ని వర్గాలను కలిసి పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఎన్నికల మేనిఫెస్టోను గూర్చి వారికి తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానంతరం అనేక ప్రభుత్వాల పనితీరును మనందరం చూసామని అయినప్పటికీ అనేకమందికి ప్రగతి ఫలాలు అందడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఈ రోజుల్లో కూడా ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట తినడానికి, తిండి లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఉపాధి లేక వలసలు పోతున్నారని విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కొరత ఏర్పడుతుందని అనేక ఏళ్లుగా భ్రష్టు రాజకీయాలతో అవినీతి లంచగొండితనం పెరిగిపోయి అనేక కుటుంబాల జీవన స్థితిగతులు మారి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రానికి మంచి నాయకత్వం, నాయకుడు కావాలని కోరుకుంటూ, పవన్ కళ్యాణ్ అయితే బాగుంటుందన్నారు. కావున రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామన్నారు.

## ఆపద్భాంధవుడిలా ఆదుకున్న జనసేన నాయకులు భవానీ రవికుమార్



**అనంతపురం (జనస్వరం) :** ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామానికి చెందిన అనిల్ అనే వ్యక్తి గత ఏడాది జూలై నెలలో రోడ్డు ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోయాడు. వైద్య ఖర్చులకు దాదాపుగా 5 లక్షల వరకు అప్పు చేశాడు. కనీసం సొంత ఇల్లు లేక రోడ్డు పక్కన ఒక చిన్న గుడిసెలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త ఈ విషయాన్ని రాష్ట్ర నాయకులు భవానీ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన భవానీ రవికుమార్ వారి వైద్య ఖర్చులకు, కుటుంబ పోషణకు గాను ప్రతి నెల 10వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరుపున ఎటువంటి సహాయం అందడం లేదు. ఏ అధికారి కానీ, ఏ నాయకుడు ఎవరూ మమ్మల్ని పట్టించు కోవడం లేదు. మేము ఈరోజు ఇబ్బందుల్లో ఉన్న మాకు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు భవానీ రవికుమార్ ఆపద్భాం దవుడుగా వచ్చి మాకు అండగా నిలిచారని బాధితుడు అనిల్ భార్య చెప్పుకొచ్చారు. అందులో భాగంగా ఈనెల వైద్య ఖర్చులకు నిమిత్తం 20 వేల రూపాయలను బాధితులకు ఉరవకొండ మండలం అధ్యక్షుడు చంద్రశేఖర్, అజయ్, అబ్దుల్ ద్వారా బాధితుడికి అందచేశారు.

## డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలి

**అధికారులకు వినతిపత్రాన్ని అందించిన జనసేన నాయకులు**

పెనుకొండ (జనస్వరం) : నియోజకవర్గం రొద్దం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ రొద్దం మండల అధ్యక్షులు యూ.గంగాధర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓకి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వర్షం వస్తే డ్రైనేజీ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారయ్యి మురుగు నీరు పారుతోందన్నారు. దీనివలన స్థానిక ప్రజలు అనారోగ్యపాలవుతున్నారన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సమస్య పరిష్కరించే విధంగా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొద్దం గంగాధర్, హరీష్, తిరుపతి, వెంకటేష్, నాగభూషణ, చిరంజీవి, విజయకుమార్, నరేష్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.



## గోమాతను కాపాడిన గుడివాడ పట్టణ జనసైనికులు



**గుడివాడ, (జనస్వరం) :** స్థానిక ఏలూరు రోడ్లో వాహనం గోవును ఢీ కొనడంతో కాలు విరిగి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జనసేన వారియర్స్‌కి తెలియజేయగా వెంటనే స్పందించి ఘటనా స్థలానికి వెళ్లి వెటర్నరీ డాక్టర్‌తో వైద్యం చేయించి ఆ గోమాత కాలుకు కట్లు వేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్డీవోకి, మున్సిపల్ కమిషనర్ కి, ట్రాఫిక్ పోలీసువారికి, గోవులు రోడ్ల మీద రాకుండా చర్యలు తీసుకోవాలని చాలాసార్లు తెలియజేశామని కానీ పట్టించుకునే నాధుడే లేరని తెలియజేశారు. దయచేసి ఇప్పటికైనా గోమాత యజమానులతో చర్చించి రోడ్ల మీద రాకుండా చూడాలి అని కోరారు. మళ్లీ ఇలాంటివి జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, చరణ్, జగదీష్, సురేష్ జనసైనికులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా జనసేన

★ ముస్లింల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది
★ దుల్హన్ పథకానికి డబ్బులు లేవని చెప్పడం సిగ్గుచేటు
★ అమలు కానీ హామీలతో మైనార్టీలను మోసం చేసింది
★ అబద్ధపు మోసాలతో జగన్ రెడ్డి మోసం చేస్తున్నారు

★ ముస్లిం సమాజానికి సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి
★ ముస్లింలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం
★ ముస్లింలకు అత్యధిక సీట్లు ఇచ్చి సామాజిక బాధ్యత పాటిస్తున్న జనసేన పార్టీ

దుల్హాన్ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు హైకోర్టుకు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు చెప్పింది. ముస్లిం యువతుల వివాహం కోసం గత టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద ముస్లిం యువతుల వివాహం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ. 50 వేలు ఇచ్చేది. ఈ పథకం కింద రూ. 50 వేల సాయాన్ని లక్ష రూపాయలకు పెంచుతామని ఎన్నికల సమయంలో జగన్ హామీ ఇచ్చారని, అయితే, ఆ హామీని వైసీపీ ప్రభుత్వం నెరవేర్చలేదంటూ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నేత షిబ్లి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని పిటిషన్ లో పేర్కొన్నారు.

ఏపీలో సంక్షేమ పథకాల వల్ల అప్పులు పెరుగుతున్నాయనే మాట వాస్తవం. అయితే ఆ అప్పులు అసాధారణ స్థాయిలో ఏమీ లేవు. గత ప్రభుత్వం అప్పులు చేసి దుబారా చేసింది, జేబులు నింపుకుంది. కానీ ఈ ప్రభుత్వం అప్పులు చేసైనా సరే ప్రజలకు అది చేరవేస్తోంది. అయితే అన్ని పథకాల కోసం అప్పులు చేస్తున్నారు కదా, దుల్హాన్ పథకం కోసం కూడా మరింత అప్పు చేస్తే తప్పేంటి అనే మాట వినిపిస్తోంది. అది కూడా మూడేళ్ల తర్వాత నేరుగా ప్రజలకు చెప్పకుండా, కోర్టుకి చెప్పడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ప్రతిపక్షం విమర్శలతో విరుచుకుపడుతోంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అత్యధిక మంత్రి పదవులు ఇచ్చామని, సామాజిక న్యాయం చేశామని చెబుతున్న ప్రభుత్వంపై.. దుల్హాన్ పథకం ఎత్తివేశారనే మరక మాత్రం పడింది. అది కూడా నిధులు లేవు అనే సాకుతో పథకం ఆగడం మంచిది కాదు. అమ్మఒడిలో కోత కోశారనే విషయం పెద్ద సంచలనమేం కాదు, అర్హులకు ఆ లబ్ధి చేకూరితే వారే ప్రభుత్వంపై అభిమానం చూపుతారు. ఇక్కడ దుల్హాన్ విషయంలో మొత్తానికే పథకాన్ని ఎత్తివేయడంతో సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఉంది. మరి దీన్ని ఎలా నెగ్గుకొస్తారో చూడాలి.

ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ అర్హాంఖాన్ గారు విమర్శించారు. దుల్హాన్ పథకానికి రూ.50 వేలు కాదు లక్ష ఇస్తామని చెప్పి.. ఇప్పుడు పూర్తిగా నిలిపి వేయడం ముస్లింను దగా చేయడమే అన్నారు. అమలుకాని హామీలు ఇచ్చి ముస్లిం సమాజాన్ని మోసం చేసిన ముఖ్యమంత్రి... వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దుల్హాన్ పథకం అమలుకి నిధులు లేవని హైకోర్టుకి రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంపై జనసేన మైనార్టీ నాయకులు హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో స్పందించారు. ఈ సందర్భంగా శ్రీ అర్హాం ఖాన్ మాట్లాడుతూ "ముస్లిమ్ మైనారిటీల కష్టాలు దూరం చేసి, వారిని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పిన జగన్ రెడ్డి... ఇవాళ బాధ్యతల నుంచి తప్పించుకున్నారు. మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలు విస్మరించి ముస్లిం సమాజాన్ని మోసం చేశారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అందజేస్తామన్న విద్యా పథకాన్ని కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని" అన్నారు.

పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్ మాట్లాడుతూ "వైసీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయ్యింది. పాదయాత్ర సమయంలో ముస్లింలకు ఇచ్చిన ఒక్కటంటే ఒక్క హామీ కూడా జగన్ రెడ్డి నెరవేర్చలేదు. పేద మైనార్టీ వివాహాలకు అందజేస్తున్న దుల్హాన్ పథకాన్ని ఈ ప్రభుత్వం నిలిపి వేసింది. గత ప్రభుత్వం రూ.50 వేలు ఇచ్చింది... మేము అధికారంలోకి వస్తే రూ లక్ష ఇస్తామని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చి ఇప్పుడు పథకాన్ని పూర్తిగా నిలిపివేశారు. ముస్లిం



నిరుద్యోగ యువత తమ కాళ్ల మీద నిలబడటానికి రూ. 5 లక్షలు రుణం ఇస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5 లక్షల బీమా ఇస్తామన్నారు? ఈ మూడేళ్లలో ఏ ఒక్కరికైనా అందించారా? ఇమాంలకు, మౌల్వీలకు ఇళ్లు కట్టిస్తామని, రూ. 15 వేలు జీతం ఇస్తామని చెప్పారు. ఏ ఒక్కరికైనా ఇళ్లు కట్టించారా? ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేసిందని హైకోర్టులో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి పిల్ వేస్తే... మా దగ్గర డబ్బులు లేవు, అందుకే పథకాలను అమలు చేయడం లేదని చెప్పడం యావత్తు ముస్లిం సమాజాన్ని మోసం చేయడమే. ప్రభుత్వానికి సిగ్గు చేటు. ఇప్పటికైనా వైసీపీలో ఉన్న మైనార్టీ నాయకులు బయటకు వచ్చి ముస్లిం సమాజానికి ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రిని నిలదీయాలి. అలా నిలదీయని పక్షంలో ముస్లిం సమాజానికి ద్రోహం చేసిన వాళ్లవుతారు. అమలు చేయలేని హామీలు ఇచ్చి మోసం చేసిన ఈ ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణలు చెప్పాల"ని డిమాండ్ చేశారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నగర అధికార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ నజీబ్ మాట్లాడుతూ జగన్ పాదయాత్ర చేసేటప్పుడు తలను నిమిరి, ముద్దులు పెట్టి నటులుని మించి నటన జగన్ చేశారని, ప్రభుత్వం దగ్గర నిధులు లేవని ముస్లీంలకు ఇచ్చిన దుల్హాన్ పథకం హామీ నిలిపివేస్తామని కోర్టుకు సమాధానం ఇచ్చిన వైసీపీ ప్రభుత్వమని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు దుల్హాన్ పథకం అమలు చేసిందో సమాధానం చెప్పాలని, ఇది మైనార్టీ ముస్లింలకు మోసం చేయడమేనని, ముస్లిం యువత స్థిరపడేందుకు స్వయం ఉపాధి 5లక్షలు ఇస్తాము అని చెప్పి మాట తప్పిన మాట వాస్తవం కాదా అని, దూదేకుల ఫెడరేషన్ కోసం గత ప్రభుత్వం రూ. 40కోట్లు ఖర్చు చేస్తే దాని ఊసే లేక గాలి కొదిలేసిన గాలి పార్టీ అని అన్నారు. ఇంకా తనకు 175కి 175 సీట్లు రావాలని తన అభ్యర్థులకు టార్గెట్ పెట్టారు కానీ, ప్రజలు 175కి 175 ఓడిద్దాం అని టార్గెట్ పెట్టుకున్నారని అన్నారు. నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మోబినా మాట్లాడుతూ మైనారిటీ మహిళలకు గత ప్రభుత్వంలో దుల్హాన్ పథకం కింద రూ.50,000లు ఇచ్చేవారని, పాదయాత్రలో వైఎస్ జగన్ దుల్హాన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తానని మాట ఇచ్చి ఆ పథకాన్ని రద్దు చేసి మైనార్టీల ద్రోహి అని, హజ్ యాత్రకి ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి ఒక్కరికైనా ఇచ్చిన దాఖలాలు లేవని, ముత్తవల్లికి 5,000 చొప్పున ఇచ్చి ఇల్లు కట్టి ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి దాన్ని తుంగలో తొక్కారని, ముస్లిం మైనారిటీలు ఎవరైనా చనిపోతే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, కాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీలు జగన్ కి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ముస్లిం మైనారిటీలకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అండగా ఉన్నారని, ముస్లిం మైనారిటీ పిల్లలను దత్తత తీసుకొని ఆదరిస్తున్నారని, రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ లు పెద్ద ఎత్తున జనసేన కు మద్దతుగా నిలుస్తారని తెలిపారు. జనసేన పార్టీ యువ నాయకులు ఎం.హనుమాన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా బీసీలకు మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, బీసీ అక్కాచెల్లెళ్లకు పెళ్లి కానుక కింద 50 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇవ్వలేదని, ఎన్నికల ప్రచారంలో యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నమ్మబలికి ఓట్లు వేయించుకొని ఒక్కటంటే ఒక్క ఉద్యోగం కూడా యువతకు ఇవ్వలేదని, యువతకు తీరని అన్యాయం జగన్ చేశారని, రాబోయే రోజుల్లో యువత తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

జనసేనపార్టీ యువ నాయకులు మారుపిళ్ళా చిన్నారావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో బీసీలు వెన్నుముక అని చెప్పిన జగన్ అధికారంలోకి రాగానే బీసీల వెన్నుముక విరిచరాని, జగన్ బీసీ బస్సు యాత్ర చేయడానికి అర్హులు కాదని, 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకునే జగన్ ఒక్కరి కూడా పది రూపాయలు ఇవ్వలేదని, బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించిన ఘనత జగన్ దేనని, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని, బీసీలకు స్వయం ఉపాధితో సొంత కాళ్లపై నిలబెట్టే బీసీ సబ్ ప్లాన్ తుంగలో తొక్కారని, జనసేన పార్టీ బీసీలకు అండగా నిలబడిందని, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ విజయడంకా మోగిస్తామని తెలియజేశారు.

**ముస్లింలకు అత్యధిక సీట్లు ఇచ్చిన ఘనత జనసేనపార్టీ**

- షేక్ రియాజ్ - ఒంగోలు అసెంబ్లీ
- షేక్ రెహ్మాన్ - గుంటూరు అసెంబ్లీ
- హుసేన్ బాషా - రాయచోటి అసెంబ్లీ
- సయ్యద్ జిలానీ - నర్సారావుపేట అసెంబ్లీ
షేక్ నయూబ్ కమల్ - నర్సారావుపేట పార్లమెంట్
- ముఖరం చాంద్ - రాజంపేట పార్లమెంట్